# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
16-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 114


PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# నామినేటెడ్ సంబరం ఎవరికో!

- తెలంగాణలో మళ్లీ కార్పొరేషన్ల పదవులు
- ఈ నెల 5న ముగిసిన గత చైర్మన్ల పదవీకాలం
- ఎవరి ప్రయత్నాల్లో వారున్న కాంగ్రెస్ నేతలు
- అంతా కొత్తవారికి ఇచ్చే యోచనలో సీఎం రేవంత్
- వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లకు లింకు!
- అలా కుదరదంటున్న పలువురు నేతలు

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్ లో మరో సంబరం మొదలవుతోంది. నామినేటెడ్ పదవుల పందేరం తిరిగి ప్రారంభం కానుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 37 కార్పొరేషన్లకు సంబంధించిన చైర్మన్ల పదవీకాలం ఈ నెల 5వ తేదీతో ముగిసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 2023లో ఈ పదవులను పార్టీలో బాగా పనిచేసిన వారికి, ఎన్నికల సమయంలో ప్రచారం చేయడంతో

మిగతా 2లో





## అనిల్ కుమార్ యాదవ్‌కు డౌటే!

**జగన్ ఆదేశాలతో యాక్టివ్**

**వచ్చే ఎన్నికల్లో టికెట్‌పై దక్కని హామీ**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో దూకుడు కలిగిన నేతలు

మిగతా 2లో

## ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

- స్కూళ్లను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది
- ఇక్కడ చదివితేనే మెరుగైన భవిష్యత్
- సిఎం కావచ్చనడానికి నేనే ఉదాహరణ
- కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలకు ప్రారంభం
- క్రీడల్లో అయినా రాణించాలని సిఎం రేవంత్ హితవు





# తెలంగాణలో సీఎం మార్పు?!

## రేవంత్ పనితీరుపై ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయ సేకరణ

## ప్రతికూలంగా వస్తే మార్పు వైపు కాంగ్రెస్ అడుగులు

తెలంగాణలో ముఖ్యమంత్రి మార్పుపై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? అక్కడ సీఎం రేవంత్ ను మార్చనుందా? ఎమ్మెల్యేల అభిప్రాయం కోరుతోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. వారి నుంచి మౌఖికంగా సీఎం రేవంత్ పై అభిప్రాయం తీసుకునేందుకు ఫారాలు అందించినట్లు తెలుస్తోంది. దీంతో తెలంగాణలో సీఎం మార్పు అనివార్యం అని పొలిటికల్ వర్గాల్లో తెగ ప్రచారం నడుస్తోంది.



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

పూర్తిగా స్వేచ్ఛ..

ఇప్పటివరకు కాంగ్రెస్ హై కమాండ్ రేవంత్ రెడ్డికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. ప్రత్యేక పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పిన రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో ఎనలేని ప్రాధాన్యం దక్కింది. అటు రేవంత్ సైతం దూకుడుగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీలో జవసత్వాలు నింపే ప్రయత్నం చేశారు. తన దూకుడుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో పోరాట పటిమను నిలిపారు. అందుకే కాంగ్రెస్ అధినాయకత్వం ముందుగా రేవంత్ ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇచ్చింది.

- మిగతా 2వ పేజీలో



## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చుట్టూ ఉచ్చు!

**గురుకులాల కార్యదర్శి హోదాలో పదివేల కోట్ల అవినీతి**

**సీఎం రేవంత్ కు మాజీ ఎమ్మెల్యే గువ్వల లేఖ**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ రాజకీయాల్లో లేఖల కలకలం రేగింది. మాజీ ఐపీఎస్ అధికారి, గులాబీ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చుట్టూ ఉచ్చు

మిగతా 2లో

## అమృత్ భారత్ కింద రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

- రూ.26 కోట్లతో హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్ పునరుద్ధరణ
- దక్షిణ మధ్య రైల్వే అధికారుల వెల్లడి

2లో

## మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

### ఎన్‌డిఎస్ఎ రిపోర్టుపై మండిపాటు

- పోలవరం విషయంలో ఒకలా..ఇక్కడ మరోలా
- రాష్ట్ర ఇంజనీర్ల నివేదికను బహిర్గతం చేయాలి
- సిసిఐని తెరిపించాలని కేంద్ర మంత్రికి వినతి
- ఢిల్లీలో మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్



**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** గతంలో పోలవరం డయాఫ్రమ్ వాల్ దెబ్బతింటే.. ఎన్డీఎస్ఏ పట్టించుకోలేదు. మేడిగడ్డ పిల్లర్ కుంగితే మాత్రం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని కేంద్రం తీరుపై కెటిఆర్ మండిపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీపై నివేదిక ఇచ్చింది ఎన్డీఎస్ఏ కాదు.. ఎన్డీఏ అన్నారు. దిల్లీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడిగడ్డ విషయంలో నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) తీరుపై కేటీఆర్ విమర్శలు చేశారు. తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా నిషేధిత జాబితాలో చేర్చారు.



## కాంగ్రెస్ లో నాన్ వర్కింగ్ లీడర్లు!

**క్షేత్రస్థాయిలో పనిచేయని వారికి పదవులు**

**తెలంగాణ అధికార పార్టీలో అంతర్మథనం**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఇద్దరు మహిళా నాయకుల తీరు చర్చనీయాంశం గా మారింది. వారు పార్టీ కంటే.. పార్టీ వారికి ఎంతగానో ఉపయోగపడుతోంది.. అయినా సరే వారు పార్టీకి అనుకూలంగా ఉండడం లేదు.. పార్టీకి డ్యామేజ్ చేస్తున్నారన్న విమర్శను ఎదుర్కొంటున్నారు.

2,3లో



## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

- కేంద్రంతో నిరంతర సంప్రదింపులు
- ఉమ్మడి జిల్లాకు గోదావరి జలాల తరలింపు
- ప్రధాన అంశాలపై మంత్రి ఉత్తమ్‌తో తుమ్మల చర్చ

**హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్):** అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు వీలైనంత త్వరగా లభించేలా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# తెలంగాణలో సీఎం మార్పు?!

(మొదటి పేజీ తరువాయి)

నాటి గులాబీ పార్టీపై ఆందోళనల విషయంలో పూర్తి స్వేచ్ఛ కల్పించింది. వినూత్న స్థాయిలో ఆందోళనలు, పాదయాత్రల ద్వారా తెలంగాణలో బలమైన రాజకీయ శక్తిగా కాంగ్రెస్ పార్టీని తీర్చిదిద్దారు రేవంత్ రెడ్డి. అందుకే ఆయన కష్టాన్ని గుర్తించి ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. పార్టీలో ఎంతోమంది సీనియర్లు ఉన్నా.. వారందరినీ కాదని రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పీఠం అప్పగించింది.

**అంతర్గత ప్రజాస్వామ్యం..**

కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. వివిధ రాష్ట్రాల్లో తరచూ ముఖ్యమంత్రులను మార్చుతూ ఉంటుంది ఆ పార్టీ హై కమాండ్. మొన్ననే కర్ణాటకలో సిద్ధ రామయ్యను మార్చి.. డీకే శివకుమార్ కు బాధ్యతలు అప్పగించింది. అదే మాదిరిగా తెలంగాణలో సైతం మార్పు ఉంటుందన్న ప్రచారం నడిచింది. అయితే తాజాగా తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను తీసుకుంటున్నట్లు ప్రచారం నడుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరుపై అభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఎమ్మెల్యేలు ప్రతికూలంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తే.. రేవంత్ మార్పు అనివార్యం అని ప్రచారం నడుస్తోంది తెలంగాణ పొలిటికల్ వర్గాల్లో.

**సీనియర్ల ఫిర్యాదులు..**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు జాతీయస్థాయిలో సైతం తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించుకున్నారు. కేంద్ర పెద్దలతో సైతం సఖ్యతగా మెలుగుతున్నారు. ఒకానొక దశలో తెలంగాణ పర్యటనకు విచ్చేసిన ప్రధాని నరేంద్ర మోడీ.. తన టీమ్ లోకి ప్రత్యేకంగా ఆహ్వానించారు రేవంత్ రెడ్డిని. అప్పటినుంచి రేవంత్ పై అనేక రకాలుగా ప్రచారం నడిచింది. మరోవైపు రేవంత్ వైఖరి పై పార్టీలో సీనియర్లు ఎప్పటికప్పుడు హై కమాండ్ కు ఫిర్యాదులు చేస్తున్నట్లు తెలుస్తోంది. రేవంత్ సొంత అజెండాతో ముందుకు వెళ్తున్నారన్నది ఆ ఫిర్యాదుల సారాంశం. ఈ క్రమంలోనే హై కమాండ్ రేవంత్ పనితీరుపై ఎమ్మెల్యేల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తోందని ప్రచారం జరుగుతుండడం విశేషం. చూడాలి మరి తెలంగాణలో ఎలాంటి మార్పులు సంతరించుకుంటాయో..

# అనిల్ కుమార్ యాదవ్‌కు డౌటే!

చాలామంది ఉన్నారు. అటువంటి వారిలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఒకరు. అయితే ఆయన మొన్నటి ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఓటమి ఎదురయ్యేసరికి సైలెంట్ అయ్యారు. గత రెండు సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాల విషయంలో అంటి ముట్టనట్టుగా ఉన్నారు. అయితే అధినేత జగన్మోహన్ రెడ్డి మాత్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పార్టీలో యాక్టివ్ కావాల్సిందేనని తేల్చి చెప్పారు. దీంతో అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు పట్టణ అసెంబ్లీ నియోజకవర్గంపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం సర్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.

**కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగారు అనిల్ కుమార్ యాదవ్. 2009లో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ తరపున నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. చాలా దూకుడుగా వ్యవహరించడంతో జగన్మోహన్ రెడ్డికి మరింత దగ్గరయ్యారు. అందుకే 2019లో రెండోసారి గెలిచేసరికి జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చారు. అయితే రెండున్నర ఏళ్లకే మంత్రి పదవిని కోల్పోయారు. అయినా సరే జగన్మోహన్ రెడ్డి నాయకత్వంపై విధేయత కనబరుస్తూ ముందుకు వెళ్లారు. కానీ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అనిల్ కుమార్ యాదవ్ కు సొంత పార్టీలోనే శత్రువులు ఎక్కువయ్యారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి ఆయనను నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి పంపించారు. కానీ ఓటమి తప్పలేదు.

**కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగారు అనిల్ కుమార్ యాదవ్. 2009లో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ తరపున నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. చాలా దూకుడుగా వ్యవహరించడంతో జగన్మోహన్ రెడ్డికి మరింత దగ్గరయ్యారు. అందుకే 2019లో రెండోసారి గెలిచేసరికి జగన్మోహన్ రెడ్డి మంత్రి పదవి ఇచ్చారు. అయితే రెండున్నర ఏళ్లకే మంత్రి పదవిని కోల్పోయారు. అయినా సరే జగన్మోహన్ రెడ్డి నాయకత్వంపై విధేయత కనబరుస్తూ ముందుకు వెళ్లారు. కానీ నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అనిల్ కుమార్ యాదవ్ కు సొంత పార్టీలోనే శత్రువులు ఎక్కువయ్యారు. ఈ క్రమంలో జగన్మోహన్ రెడ్డి ఆయనను నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి పంపించారు. కానీ ఓటమి తప్పలేదు.

# అమృత్ భారత్ కింద రైల్వే స్టేషన్ల ఆధునీకరణ

హైదరాబాద్: హైదరాబాద్‌లో రూ. 26 కోట్ల వ్యయంతో పునరుద్ధరించిన హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్ భారతీయ రైల్వే' అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద రైలు మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం జరిగింది. ప్రయాణీకుల అనుభవాన్ని మెరుగుపరచడం పట్ల తన సంకల్పంలో భాగంగా, దేశవ్యాప్తంగా వివిధ రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిని చేపట్టింది. ఈ దిశలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో, 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధికి ఎంపిక చేయబడినాయి. వీటిలో, బేగంపేట్ , వరంగల్ మరియు కరీంనగర్ అనే మూడు స్టేషన్లను ఇప్పటికే పునరాభివృద్ధి చేయడం ప్రారంభించారు. ఇదే ఉత్సాహంతో, హైదరాబాద్‌లోని హై-టెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో రూ.26 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఈ స్టేషన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జూలై 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి,'అమృత్ భారత్ స్టేషన్ పథకం' కింద హైటెక్ సిటీ రైల్వే స్టేషన్‌లో జరిగిన రూపాంతరాన్ని ప్రదర్శించడానికి మరియు పునరాభివృద్ధి ప్రాజెక్ట్ ముఖ్యవిశిష్టతలు మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రా) కె. ముత్యాల నాయుడు, దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె. శివ హర్ష,సికింద్రాబాద్ డివిజన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (గతి శక్తి) శ్రీ ఆర్. మల్లికార్జున, సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో-ఆర్డినేషన్) శ్రీ ఎస్.వరుణ్ బాబు మరియు ఇతర ఉన్నతాధికారులు కూడా హాజరయ్యారు.

# కాంగ్రెస్‌లో నాన్ వర్కింగ్ లీడర్లు!

(మొదటి పేజీ తరువాయి)

వారే ఫైర్ బ్రాండ్ నేతలుగా గుర్తింపు పొందిన రేణుక చౌదరి, విజయశాంతి. పార్టీ నుంచి పదవులు అయితే పొందారు కానీ.. పార్టీకి మాత్రం ఎంత మాత్రం ఉపయోగపడడం లేదు అనేది వీరిపై ఉన్న విమర్శ.

**కాంగ్రెస్ తీరు వేరు..**

రాజకీయ పార్టీల్లో కాంగ్రెస్ తీరు వేరుగా ఉంటుంది. ఆ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ. ముఖ్యంగా ఢిల్లీ లాబీయింగ్ బలంగా పనిచేస్తుంది ఆ పార్టీలో. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ లో అదే కనిపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు రేణుక చౌదరి, విజయశాంతిల రాజకీయ శైలి తెలంగాణ కాంగ్రెస్ లో సరికొత్త చర్చకు దారి తీస్తోంది. వీరిద్దరూ పార్టీ నిర్వహించే సంస్థాగత కార్యక్రమాల్లో కనిపించరు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే పనుల్లో భాగస్వామ్యం కారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయరు. కానీ పార్టీని డ్యామేజ్ చేసే ప్రకటనలు చేయడంలో ముందుంటారు.

**ఆ ఇద్దరు నేతలు..**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలో సీనియర్ లీడర్ గా ఉన్నారు రేణుకా చౌదరి. ఖమ్మం జిల్లా కు చెందిన ఆమె కాంగ్రెస్ హై కమాండ్ లో పట్టున్న నేత. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్





పార్టీలోకి ఎంట్రీ ఇచ్చారు విజయశాంతి. ఈ ఇద్దరు మహిళా నేతలు ఢిల్లీ స్థాయిలో తమకు ఉన్న పలుకుబడి, ఇమేజ్ ను వాడుకొని పెద్ద పెద్ద పదవులను దక్కించుకోవడానికి చూపిస్తున్న ఆసక్తిని.. క్షేత్రస్థాయిలో పార్టీని నడిపించడంలో చూపించడం లేదనేది ప్రధాన విమర్శ. పార్టీ కష్టకాలంలో జెండా మోసి.. ఇబ్బందులు పడిన నాయకుల కంటే.. వీరికి ఇప్పుడు ఎక్కువ ప్రాధాన్యత దక్కుతుండడం తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు మింగుడు పడని విషయం. పార్టీకి ఇది మైనస్ అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు..

**అందరి కష్టంతో..**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు చాలామంది నేతలు కష్టపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి మంత్రుల దాకా అంతా కష్టపడిన వారే. ఇప్పటికీ వారు కష్టపడుతూనే ఉన్నారు. కానీ ఇటువంటి కష్టం పడకుండానే రేణుక చౌదరి తో పాటు విజయశాంతి లాంటి లీడర్లు ఇట్టే పదవులు పొందుతున్నారు. తాము అనుకున్నది సాధించలేని క్రమంలో పార్టీపై రాళ్లు వేస్తున్నారు. నిరంతరం క్షేత్రస్థాయిలో చెమటోడ్చే నాయకుల కంటే.. మీడియా మేనేజ్మెంట్, హాయ్ కమాండ్ లాబీయింగ్ ను నమ్ముకున్న వారికే పదవులు దక్కుతున్నాయి. అధికారంలోకి వచ్చినా కూడా గ్రూపు రాజకీయాలు, నాన్ వర్కింగ్ లీడర్లకు ప్రాధాన్యత దక్కుతుండడంతో.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నిజమైన నేతలు మాత్రం బాధపడుతున్నారు. వారికి మాత్రం ఎటువంటి అవకాశాలు దక్కడం లేదు. ఇలానే కొనసాగితే మాత్రం ఇబ్బందికరమే. కష్టపడని వారికి దొడ్డిదారిన పదవులు లభిస్తున్నాయి. కష్టపడిన వారికి మాత్రం రిక్త హస్తం ఎదురవుతోంది.

# నామినేటెడ్ సంబరం ఎవరికో!

(మొదటి పేజీ తరువాయి)

పాటు సొంత నిధులు ఖర్చు చేసి పార్టీ కోసం శ్రమించిన వారికి ఇచ్చారు. అయితే.. రెండేళ్ల పదవీ కాలాలు ముగిసిపోవడంతో ఆయా పదవులు దక్కించుకున్నవారు ఎలా పని చేశారు? ఈ రెండేళ్లలో సాధించిన పురోగతి ఏంటనేది పార్టీ రాష్ట్ర నాయకత్వం సేకరిస్తోంది. వచ్చే వారంలో తిరిగి ఈ పదవులను కొత్తవారికి కట్టబెట్టనున్నారు. వీటిలో ప్రధానంగా డిమాండ్ ఉన్న పదవుల విషయంలో నాయకులు పైవారిని పట్టుకుని తిరిగి తమ పదవులు దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే.. ఇప్పటివరకు చైర్మన్లుగా వ్యవహరించిన వారి పనితీరును బట్టే రెన్యువల్ ఉంటుందని నేతలు చెబుతున్నారు.

**నామినేటెడ్ తీసుకుంటే నో ఎమ్మెల్యే టికెట్..**

పార్టీ నాయకులు ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా.. సీఎం రేవంత్ రెడ్డి వ్యూహం మాత్రం భిన్నంగా ఉందని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న వారందరికీ టికెట్లు దక్కే పరిస్థితి లేదని భావిస్తున్న ముఖ్యమంత్రి.. వారిని శాంతింపజేసేందుకు.. ప్రస్తుతం ఖాళీ అయిన 37 చైర్మన్ పదవులతో పాటు పాలక మండళ్ల పదవులను కూడా కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. అంటే.. ఈ పదవులు దక్కిన వారికి ఇక టికెట్లు ఉండవని పార్టీ స్పష్టం చేసినట్టు అవుతుంది. అయితే దీనికి కొందరు నాయకులు ససేమిరా అంటున్నారు. తమకు నామినేటెడ్ పదవులు అవసరం లేదని వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్ కు చెందిన పలువురు నాయకులు స్పష్టం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లే కావాలని కోరుతున్నారు. అయితే.. వీరిని అనునయించైనా ఈ పదవులు ఇచ్చేసి.. వచ్చే ఎన్నికల నాటికి అసంతృప్తులు లేకుండా చూసుకోవాలని పార్టీ భావిస్తోంది. ప్రస్తుత పదవుల్లో మార్కెట్ యార్డు చైర్మన్లు, ఆలయ పాలక మండళ్ల పదవులు హాట్ కేకుల్లా ఉన్నాయి. ఆయా పదవుల్లో ఉన్నవారు వాటిని వీడేందుకు సిద్ధంగా లేరు. అలా అని.. ఎమ్మెల్యే టికెట్లపైనా ఆశలు వదులుకునేందుకు ఇష్టపడటంలేదు. దీంతో ఈ అంశంపై పెద్ద ప్రహసనం తప్పదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**ఘర్ వాపసీ నేతలకు చాన్స్..**

సుదీర్ఘకాలం కాంగ్రెస్ లో పనిచేసి.. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న పలవురు నేతలు 2023 ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ లోకి వెళ్లారు. అయితే ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వారిలో కొందరు తిరిగి సొంత పార్టీలోకి వచ్చారు. దీంతో కష్టకాలంలో పార్టీని వీడి వెళ్లినవారికి నామినేటెడ్ పోస్టులు ఇవ్వరాదన్న నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా చాలా మంది నేతలు పార్టీ పదవులతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ రెండేళ్లలో ప్రభుత్వం తరఫున, పార్టీ తరఫున తమ గళాన్ని బలంగా వినిపిస్తున్నారు. వారందరికీ ఈసారైనా పదవులు ఇవ్వాలన్న ఆలోచన పార్టీ నాయకత్వం చేస్తున్నట్లు తెలుస్తోంది. తద్వారా వచ్చే ఎన్నికల నాటికి వారిని మరింత క్రియాశీలం చేయాలన్న యోచనలో ఉంది. దాంతో అలాంటి నేతలంతా తమకు ఈసారి పదవులు పక్కా అనే విశ్వాసంతో ఉన్నారు. వారిలో పలువురు సీఎం రేవంత్ కు సన్నిహితులు కూడా ఉన్నారు. అయితే వీరిని వ్యతిరేకించే వారు సైతం పార్టీలో పెద్దసంఖ్యలోనే ఉండడంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. దీంతో నిర్ణయం రాష్ట్ర పరిధిలోనే జరుగుతుందా? లేక మళ్లీ ఢిల్లీ దాకా వెళుతుందా? అన్న చర్చ మొదలైంది. ఏదేమైనా త్వరలో పదవుల సంబరం ఉంటుందని అంతా ఎదురుచూస్తున్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే భవిష్యత్

మహబూబ్‌నగర్: గత ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరలేదని.. ఎక్కువ మంది ప్రైవేటుకు వెళ్లారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేకంగా దృష్టి సారించామని రేవంత్ చెప్పారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో బాలికల హైస్కూల్ భవనాలను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఒక్కో విద్యార్థినిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ. 1.08లక్షలు ఖర్చు చేస్తోంది. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలి. చదువుల్లో రాణించకపోతే క్రీడల్లో రాణించాలి. క్రీడాకారులు మహ్మద్ సిరాజ్, నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలోని మాణిక్యాలను వెలికితీయాలి. విద్యార్థులు మైదానాల్లోనూ పోటీపడాలి. మీ భవిష్యత్తుకు నాదీ హామీ. క్రీడల్లో రాణించేవారిని ఉన్నతస్థాయిలో నిలిపే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ ప్రాంతంతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతాం అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే ముఖ్యమంత్రి అవ్వచ్చని... అందుకు తానే ఉదాహరణ అని అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రభుత్వ స్కూళ్ళు కీలక పాత్ర పోషించాయని... చదివితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు సీఎం రేవంత్. మొన్న గోల్డ్ మెడల్ సాధించిన ఈషా సింగ్ కు రూ.3 కోట్లు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. 26వేల ప్రభుత్వ స్కూళ్లలో 18 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని..ప్రైవేట్ లో 11 వేల స్కూళ్ళు ఉంటే...33 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు సీఎం రేవంత్. ప్రభుత్వ స్కూళ్ల టీచర్ల అర్హతతో సగం కూడా ప్రైవేట్ టీచర్లకు లేదని.. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు లేక జనం ప్రైవేట్ బాట పడుతున్నారని అన్నారు సీఎం రేవంత్. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూళ్ళు పునరుద్ధరిస్తున్నామని... ప్రభుత్వ

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చుట్టూ ఉచ్చు!


బిగిస్తోంది. ఐపీఎస్ అధికారిగా ప్రవీణ్ కుమార్ ఉండేటప్పుడు, కెసిఆర్ ప్రభుత్వంలో గురుకులాల పేరుతో పదివేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ ఆరోపించారు గులాబీ పార్టీ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దీంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గురుకుల విద్యాలయాల కార్యదర్శిగా పనిచేసిన.. 2013 నుంచి 2021 మధ్య కాలంలో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని.. సుమారు పదివేల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని గువ్వల బాలరాజు తన లేఖలో సంచలన ఆరోపణలు చేశారు. టెండర్ ప్రక్రియలను పక్కనపెట్టి నిధులు ఖర్చు చేశారని.. ఉద్యోగ నియామకాలు, క్రమబద్ధీకరణతోపాటు ఐఐటి, జేఈఈ కోచింగ్ ల పేరుతో భారీగా నిధులు పక్కదారి పట్టించారని పేర్కొంటూ ఈ లేఖలో ఫిర్యాదు చేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.

**సుదీర్ఘకాలం పార్టీలో...**

గులాబీ పార్టీలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు గువ్వల బాలరాజు. 2009లో తొలిసారిగా ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం భారతీయ జనతా పార్టీలో చేరారు. అటువంటి నాయకుడు ఏకంగా బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు అధినేత కెసిఆర్ ను సైతం టార్గెట్ చేయడం విశేషం. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ మద్దతుతోనే ఈ అక్రమాలు జరిగాయని బాలరాజు ఆరోపిస్తున్నారు. సాధారణంగా ఐఏఎస్ క్యాడర్ అధికారులు నిర్వహించాల్సిన గురుకులాల సెక్రటరీ బాధ్యతలను.. ఐపీఎస్ అధికారి అయిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు దాదాపు 10 ఏళ్ల పాటు అప్పగించడం వెనుక ఉన్న మతలబు పై విచారణ జరపాలని కూడా ఆయన డిమాండ్ చేయడం విశేషం. అక్రమాలు రుజువైతే సంబంధిత ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

**ఆ ముగ్గురి కుట్ర.: ప్రవీణ్ కుమార్..**

మరోవైపు తనపై వచ్చిన అవినీతి ఆరోపణలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఘాటుగా కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారు. గువ్వల బాలరాజు లేక లోని అంశాలను లొసుగులతో కూడిన అబద్ధాలుగా కొట్టి పారేశారు. రాష్ట్రంలో 82 వేల కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులో.. లక్ష కోట్ల అవినీతి జరిగిందనే ప్రచారం ఎంత పెద్ద అబద్ధమో.. అసలు కేవలం ఎనిమిది వందల కోట్ల వార్షిక బడ్జెట్ మాత్రమే ఉన్న గురుకులాల్లో ఏకంగా పదివేల కోట్ల అవినీతి జరిగిందని కూడా అంతే పెద్ద అబద్ధం అంటూ కొట్టి పారేశారు. బడ్జెట్ పరిమితులను దాటి వేలకోట్ల రూపాయలు దోచేశారనడం హాస్యాస్పదం అని మండిపడ్డారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. గతంలో ఇదే గువ్వల బాలరాజు తన పనితీరును ఎంతో పొగిడారని.. కానీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ తో చేతులు కలిపి తనపై కుట్రలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎలాంటి విచారణకైనా తాను సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. తన తప్పు ఉంటే అరెస్టు చేసుకోవచ్చు అని తేల్చి చెప్పారు. అయితే ముమ్ముందు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చుట్టూ వుచ్చు మరింత బిగిసుకునే అవకాశం ఉంది.




# ఆ వెంచర్ ప్లాట్ కొంటే

# అంతే సంగతులు..!

**పెట్టిన కుచ్చు టోపీ పెట్టుకోవాల్సిందే!!**


## ప్రభుత్వ రంగ సంస్థల నుంచి అనుమతులు నిల్

## అయినా బాలాపూర్‌లో భారీ రియల్ వెంచర్ ఏర్పాటు

- హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి నుంచి పర్మిషన్ నిల్
- రియల్ వెంచర్ అనుమతి కోసమే దరఖాస్తు చేసుకొని యాజమాన్యం
- అక్రమ వెంచర్ లో ఇండ్ల నిర్మాణానికి అనుమతులిస్తోన్న బడంగ్ పేట్ సర్కిల టౌన్ ప్లానింగ్ అధికారులు
- పంచా యితీలు ఎప్పుడో రద్దు ... ఆ తరువాత నగర పంచాయతీ ఏర్పాటు
- బడంగ్ పేట్ మున్సిపల్ నుంచి కార్పొరేషన్ గా రూపాంతరం... ఇప్పుడు జిహెచ్ఎంసిలో లీనం
- అయినా ఇప్పటికి పంచాయితీ పాలకవర్గం అనుమతులతోనే భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు
- అయినా పట్టని హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి... రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వహకులతో అధికారులు మిలాఖత్
- కాంత మోనికుంట కాలువను సైతం కబ్జా... అటువైపు కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారులు

**(క్రైమ్ మిర్రర్ నిఘా ప్రతినిధి )**

**నగర శివారులలోని బాలాపూర్ ప్రాంతంలో భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేసినప్పటికీ, ఆ వెంచర్ కు ఎటువంటి అనుమతులు లేవు. రియల్ ఎస్టేట్ వెంచర్ ఏర్పాటు చేయాలంటే హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ( హెచ్ఎండిఏ ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జిహెచ్ఎంసి) నుంచి అనుమతులను పొందాల్సి ఉంటుంది. కానీ బాలాపూర్ ప్రాంతంలో 20 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్ కు మాత్రం ఎటువంటి ప్రభుత్వ రంగ సంస్థల నుంచి అనుమతులు లేవు.**




అయినా ఈ వెంచర్ లో ఇళ్ల నిర్మాణానికి బడంగ్పేట్ సర్కిల్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతులను ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వాహకులకు, మున్సిపల్ అధికారులకు మధ్య ఉన్న లాలూచీ ఏమిటో ఈ సంఘటనతో ఇట్టే అర్ధమవుతుంది. బాలాపూర్ లోని కాంత మోని కుంట కాలువను సైతం కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వాహకులు ప్లాటింగ్ చేసినప్పటికీ, ఇరిగేషన్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావునిస్తోంది. బాలాపూర్ ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా 20 ఎకరాలలో అభివృద్ధి చేసిన అక్రమ రియల్ ఎస్టేట్ వెంచర్ పై ఆధారాలతో సహా సమగ్ర వార్తా కథనం రేపటి సంచికలో...



## ఎల్బీనగర్‌లో మాజీ చైర్మన్ ఆకుల రమేష్ గౌడ్ జయంతి వేడుకలు

ఎల్‌బీనగర్, జూలై 15: ఎల్బీనగర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ దివంగత నేత ఆకుల రమేష్ గౌడ్ జయంతి సందర్భంగా ఎల్‌బీనగర్ రింగ్ రోడ్డులో బుధవారం ఘనంగా జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొని ఆకుల రమేష్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకోటి పవన్ కుమార్ మాట్లాడుతూ, ఆకుల రమేష్ గౌడ్ ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. సమాజ సేవకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలు, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, యువత ఆయన బాటలో నడిచి ప్రజాసేవకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జయంతి కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఆకుల రమేష్ గౌడ్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## అనర్హత ఓట్ల తొలగింపుతో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** అల్మాస్‌గూడలోని తిరుమల నగర్ లో సర్ ప్రక్రియ కార్యక్రమాన్ని ఏఐసీసీ -విచార్ విభాగ్ కో-ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, సర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా తయారవుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో మార్పులు, సవరణలు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అనర్హత ఓట్ల తొలగింపుతో ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాధసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, గుర్రం లింగారెడ్డి, విష్ణువర్ధన్ రావు, భాస్కర్, ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో వ్యవహారంలో వేలు పెట్టను

### జగ్గారెడ్డితో మంత్రి కోమటిరెడ్డి భేటీ

హైదరాబాద్: తుంగతుర్తిలో నెలకొన్న వివాదాన్ని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చూసుకుంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో తాను జోక్యం చేసుకోబోనని స్పష్టం చేశారు. బంజారాహిల్స్‌లోని కోమటిరెడ్డి నివాసంలో ఆయనతో జగ్గారెడ్డి భేటీ అయ్యారు. తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవుల విషయంలో నెలకొన్న వివాదంపై చర్చించారు. కోమటిరెడ్డితో భేటీ అనంతరం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. తుంగతుర్తి అంశంలో కలగజేసుకునేందుకు కోమటిరెడ్డి ఆసక్తి చూపించడం లేదన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కావాలంటే వరుసగా మూడేళ్లు పార్టీ కార్యకర్తగా కొనసాగాలనే ఏఐసీసీ నిబంధన ఉందన్నారు. తుంగతుర్తిలో మూడు, నాలుగు మండలాల్లో ఆ నిబంధనల ప్రకారం నియామకాలు జరగలేదన్నారు. ఈ వ్యవహారంపై ఈనెల 20లోపు నివేదిక ఇస్తానని తెలిపారు. ఇకపోతే చ్చే ఎన్నికల్లో తమ టా÷-గ్గ్ం÷ట్ 120 సీట్లని... దక్షిణ తెలంగాణ, ఉత్తర తెలంగాణ స్వీప్ చేస్తామని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. బుధవారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఈమేరకు కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి కోమటిరెడ్డి. రాహుల్ గాంధీ ప్రధాని కావడం తమ లక్ష్యమని... రాహుల్ గాంధీ గెలుపు కోసం అందరు కలిసి పని చేయాలని అన్నారు. కొంతమంది మంత్రి పదవి కోసం ఢిల్లీకి వెళ్లారని... తాను మంత్రి పదవి కోసం ఢిల్లీకి వెళ్లలేదని అన్నారు మంత్రి కోమటిరెడ్డి. తుంగతుర్తి విషయం అన్ని తెలిసిన వ్యక్తి జగ్గారెడ్డి చూసుకుంటారని.. లోకల్ ఎమ్మెల్యే అందరితో సమన్వయం చేసుకుంటాడని అన్నారు. .రోడ్ల మీదకు వచ్చి కొట్టుకోవద్దని... సమస్యలు ఉంటే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ దృష్టికి తేవాలని అన్నారు కోమటిరెడ్డి. 35ఏండ్ల నుండి ప్రజా జీవితంలో ఉన్నానని... 13వేల కోట్ల నిధులు,7వేల కోట్ల పంచాయితీ రాజ్ రోడ్లకు నిధులు తీసుకొచ్చానని అన్నారు.

# పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- గ్రేవ్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు, కమ్యూనిటీ కాంటాక్ట్‌తో నేరాల నియంత్రణకు ఆదేశాలు
- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు తప్పనిసరి
- బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా పోలీసులు పనిచేయాలి
- పటాన్‌చెరులో ట్రాఫిక్ నియంత్రణ, ఆస్తి నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలతో ప్రజలకు మరింత చేరువ కావాలి
- సీసీ కెమెరాల ఏర్పాటు పెంచి నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా చేయాలి
- పెండింగ్ కేసుల పరిష్కారంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలి
- వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 15:** వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ బుధవారం పటాన్‌చెరు డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం డీఎస్పీ ప్రభాకర్‌తో కలిసి కార్యాలయ ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న గ్రేవ్



కేసులను పరిశీలించిన ఎస్పీ, ఎస్సీ--ఎస్టీ అట్రాసిటీ, పోక్సో, అత్యాచార, డౌరీ డెత్ కేసుల్లో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం కావడంతో ట్రాఫిక్ సమస్యలు, వలస కార్మికుల రాకపోకల నేపథ్యంలో ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. క్రైమ్ ప్రోన్ ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి పగలు, రాత్రి బీట్‌లు బలోపేతం చేయాలని సూచించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకమై అనుమానిత వ్యక్తులు, వాహనాలపై నిఘా పెంచాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రోత్సహించాలని ఎస్పీ తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలను క్రమం తప్పకుండా తనిఖీ చేస్తూ



పెండింగ్ కేసుల పరిష్కారంపై దృష్టి పెట్టాలని, ప్రతి రికార్డు సీసీటీఎన్ఎస్‌లో నమోదు అయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. డీఎస్పీ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉన్నట్లు పేర్కొన్న జిల్లా ఎస్పీ అధికారులు, సిబ్బందిని అభినందించారు. తనిఖీలలో డీఎస్పీ ప్రభాకర్‌తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



గురువారం
16-7-2026

**ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు వెనక్కి పోయాయి. ఇప్పట్లో వానలు పడతాయన్న భరోసా లేదు. ఈ క్రమంలో తాగు,సాగునీటి సమస్యలతో పాటు ఆహార పదార్థాల లభ్యతపైనా ఆందోళన కలుగుతోంది. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ చర్యలపై కేంద్రం నిర్ణయాలు తీసుకోవాలి. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. ఈ సమావేశాల్లో ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయాలపై చర్చించాలి. సాగు,తాగునీటికి శాశ్వత ప్రణాళికలపై చర్చించాలి. కేవలం రాజకీయ ఎజెండాలతో ముందుకు సాగకుండా, వాటిని పక్కన పెట్టి ప్రజల కోసం నేతలు ఆలోచన చేయాలి. నదుల అనుసంధానం ఇందులో ప్రధానమైన సమస్య.**

మనదేశంలో ఎన్నో జీవనదులు ఉన్నాయి. వీటిని సన్మార్గం పట్టిస్తే దేశంలో కరువు కాటకాలకు వీలుండదు. నదులను అనుసంధానించడం, జలరక్షణను జాతీయ విధానంగా తీసుకోవడం తక్షణావసరంగా గుర్తించాలి. రాష్ట్రాల మధ్య తగవులు తీరాలంటే ఇదే మంచి పద్ధతి. నదుల్లో నీరు సముద్రంలోకి వృధాగా పోకుండా మళ్లింపు చర్యలు తీసుకోవాలి. దీనికి నదుల అనుసందానం చేయాలి. అలాగే నీటి సంరక్షణను కేంద్రం ఆధీనంలోకి తీసుకుని ఆయా రాష్ట్రాల అవసరాలను నెరవేర్చగలగాలి. ఇది చాలా ప్రధానమైన సమస్య. ఈ వర్షాకాల సమావేశంలో పార్లమెంట్ దీనిపై ఎన్నిరోజులైనా చర్చించాలి. అలాగే సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఎన్నివేల కోట్లు అయినా నిధులు కేటాయించాలి. అప్పుడే దేశం ఎల్‌నినో లాంటి పరిస్థితులు వచ్చినా తట్టుకుంటుంది. ఎల్‌నినో ప్రభావాన్ని మనం ఆపలేం కనుక, దాని వల్ల కలిగే నష్టాన్ని తగ్గించవచ్చు. అందుకు ఇప్పటి నుంచే సరైన ప్రణాళిక, శాస్త్రీయ దృష్టి, సమర్థమైన ప్రభుత్వ విధానాలు, రైతులకు సకాలంలో మద్దతు అత్యవసరం. లేకపోతే వాతావరణ సంక్షోభం కేవలం వ్యవసాయాన్నే కాదు.. దేశ ఆహార భద్రతను, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, కోట్లాది ప్రజల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీసే ప్రమాదం ఉంది. భారతదేశంలో దాదాపు 60 శాతం వ్యవసాయం ఇప్పటికీ వర్షాలపైనే ఆధారపడి ఉంది. ముఖ్యంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాలు, పత్తి వంటి పంటలు ఎక్కువగా వర్షాధార ప్రాంతాల్లోనే సాగవుతాయి. వర్షాలు తగ్గితే దిగుబడులు పడిపోతాయి. రైతుల ఆదాయం తగ్గుతుంది. అప్పులు పెరుగుతాయి. చివరకు దేశ ఆహార భద్రత కూడా ప్రమాదంలో పడుతుంది. అందుకే వాతావరణ మార్పు అనేది కేవలం ప్రకృతి సమస్య కాదు.. అది ఆర్థిక, సామాజిక, ఆహార భద్రతకు సంబంధించిన పెద్ద సవాల్‌గా గుర్తించాలి. ఇటీవలి సంవత్సరాల్లో భారతదేశం తీవ్ర వాతావరణ వైపరీత్యాలను వరుసగా చూస్తోంది. ఒకవైపు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా, మరోవైపు కొద్ది గంటల్లోనే నెల రోజుల వర్షం కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్‌లో భారీ వర్షాలు, ఆగస్టు లేదా అక్టోబరులో తీవ్ర పొడి వాతావరణం వంటి అసాధారణ పరిస్థితులు సాధారణమైపోతున్నాయి. పశ్చిమ వాతావరణ కల్లోలాలు, వేడి గాలులు, ఆకస్మిక తుఫాన్లు సంప్రదాయ వాతావరణ చక్రాన్ని పూర్తిగా మార్చేశాయి. ఈ పరిస్థితుల్లో రైతులు గత అనుభవాల ఆధారంగా

## నదుల అనుసంధానమే పరిష్కారం

పంటలు వేయడం ప్రమాదకరంగా మారుతోంది. ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గితే దాని ప్రభావం కేవలం రైతులకే పరిమితం కాదు. మార్కెట్లో ధరలు పెరుగుతాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. గోధుమలు, బియ్యం, పప్పులు, వంటనూనెల ధరలు పెరిగితే ద్రవ్యోల్బణం కూడా అధికమవుతుంది. గతంలో గోధుమలు, కొన్ని రకాల బియ్యం, చక్కెర ఎగుమతులపై ఆంక్షలు విధించాల్సి వచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీనికి ప్రధాన కారణం దేశీయ అవసరాలను ముందుగా తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడటమే. వాతావరణ మార్పులు ఇప్పుడు భవిష్యత్ ప్రమాదం కాదు.. వర్తమాన వాస్తవం. ఒకప్పుడు ఋతువులు సమయానికి వచ్చేవి. వర్షాలు ఒక క్రమంలో కురిసేవి. రైతులు వాటిని ఆధారంగా చేసుకుని సాగు ప్రణాళికలు రూపొందించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రపంచ పరిస్థితులు కూడా భారత్‌కు కొత్త సవాళ్లు విసురు తున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు కారణంగా ఇంధనాలు, ఎరువులు, ఖనిజాల ధరలు పెరుగుతున్నాయి. ఇవి వ్యవసాయ వ్యయాన్ని మరింత పెంచుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌కు ఎరువుల నిల్వలు ఉన్నప్పటికీ, రబీ సీజన్‌కు సరిపోతాయా అనే సందేహాలు ఉన్నాయి. వాతావరణ మార్పుల కారణంగా పంటలపై తెగుళ్లు పెరిగితే పురుగుమందుల అవసరం కూడా అధికమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు మాత్రమే సరిపోవు. రైతులు వాతావరణానికి అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతులు మార్చుకోవాలి. మట్టిలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం కూడా అత్యంత అవసరం. ఆవుపేడ, కంపోస్ట్, పెరటి ఎరువులు, జీవబొగ్గు వంటి సహజ వనరులను వినియోగించడం ద్వారా నేల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం పెరుగుతుంది. దీంతో వర్షాలు ఆలస్యమైనా పంటలకు రక్షణ లభిస్తుంది. రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గిస్తూ సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పంటల బీమా వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. ముఖ్యంగా వర్షాధార ప్రాంతాల్లోని రైతులంద రికీ బీమా రక్షణ కల్పించాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు త్వరితగతిన పరిహారం అందేలా వ్యవస్థను బలోపేతం చేయాలి. అలాగే బహుళ పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. దేశ ఆహార భద్రతను కాపాడాలంటే ఉత్పత్తి పెరగడం మాత్రమే కాదు.. నిల్వ సామర్థ్యం కూడా పెరగాలి. ప్రస్తుతం పంట కోత తర్వాత సరైన గిడ్డంగులు లేక లక్షల టన్నుల ధాన్యం వృథా అవుతోంది. ప్రతి గ్రామం లేదా మండల స్థాయిలో ఆధునిక గిడ్డంగులు నిర్మించి, రైతుల భాగస్వామ్యంతో నిర్వహించే విధానాన్ని అమలు చేయాలి. యువ పారిశ్రామికవేత్తలను ఈ రంగంలో ప్రోత్సహిస్తే గ్రామీణ ఉపాధి పెరగడంతో పాటు ఆహార నిల్వ వ్యవస్థ కూడా బలపడుతుంది.వాతావరణ మార్పులు ఇక తాత్కాలిక సమస్య కాదు. రాబోయే దశాబ్దాల్లో ఇవే వ్యవసాయ విధానాలను నిర్ణయించే ప్రధాన అంశంగా మారనున్నాయి. అందువల్ల ప్రభుత్వాలు, శాస్త్రవేత్తలు, రైతులు, సమాజం కలిసి ముందస్తు ప్రణాళికతో పనిచేయాలి.

# నిజమైన భక్తికి అసలైన నిర్వచనం ఏమిటి?

ఆలయాల ప్రాంగణాల్లో కళ్లు మూసుకుని, హృదయపూర్వకంగా చేతులు జోడించి నిలబడే అశేష జనవాహినిని చూసినప్పుడు సమాజ శాస్త్రవేత్తలకు సైతం ఒక అనివార్యమైన ప్రశ్న ఎదురవుతుంది. అసలు ఆధునిక మానవుడు దైవసన్నిధిలో ఏం ఆశిస్తున్నాడు? విద్యా రంగంలో అత్యుత్తమ ర్యాంకులు, ఉద్యోగ విధుల్లో పదోన్నతులు, దీర్ఘకాలిక వ్యాధుల నుండి విముక్తి, వ్యాపార సామ్రాజ్యాల్లో లాభాల పంట ఇలా కోరికల జాబితా అనంతంగా సాగుతోంది. దేవాలయ ముఖద్వారం దాటగానే మానవ మేధస్సు తక్షణమే ఒక సుదీర్ఘ కోరికల చిట్టాను దైవం ముందు ప్రవేశపెడుతోంది. సాంప్రదాయకంగా వస్తున్న భక్తి అనే ఉదాత్తమైన భావనకు మనం ఇస్తున్న సమకాలీన నిర్వచనం ఇదేనా? దైవశక్తి మన జీవితాల్లో ఏదో ఒక అలౌకిక అద్భుతాన్ని ప్రదర్శించాలని నిరంతరం నిరీక్షించడమే భక్తి యొక్క పరమార్థమా అనే చర్చ ఇప్పుడు అత్యంత ఆవశ్యకమైంది.ప్రస్తుత సమాజంలో దైవారాధన అనేది చాలావరకు పరస్పర అంగీకారంతో కూడిన ఒక వాణిజ్య ఒప్పందంగా రూపాంతరం చెందింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. నా ఆకాంక్ష నెరవేరితే, ఫలానా రీతిలో మొక్కుబడులు సమర్పిస్తాను అనే లావాదేవీల సంభాషణలు ఈనాడు నిత్యకృత్యమయ్యాయి. గుడులకు వెళ్లడం, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించడం, కఠినమైన వ్రతాలు ఆచరించడం వీటన్నింటి వెనుక ఒక పక్కా ఇచ్చిపుచ్చుకునే వ్యాపార ధోరణి స్పష్టంగా బహిర్గతమవుతోంది. దేవుడిని కేవలం కోరికలు తీర్చే ఒక స్వయంచాలక యంత్రంగా, భక్తిని ఆ యంత్రాన్ని నడిపించే ఒక ఇంధనంగా భావించే దుస్థితి నెలకొంది. ఆశించిన ఫలితం దక్కితే దైవాన్ని కీర్తించడం, విఫలమైతే సదరు నమ్మకాన్ని పూర్తిగా సన్నగిల్లజేసుకోవడం చౌకబారు మనస్తత్వానికి నిదర్శనం. ఇది నిఖార్సైన భక్తి కానే కాదు, కేవలం లౌకిక ప్రయోజనాల కోసం సాగించే ఒక నిగూఢ వ్యాపార లావాదేవీ మాత్రమే.ఈ తరహా ప్రతికూల ధోరణి వల్ల సమాజానికి, వ్యక్తిగత వికాసానికి జరిగే నష్టం అంతా ఇంతా కాదు. ఆశించిన కోరికలు నెరవేరనప్పుడు మనిషి కేవలం దైవ వ్యవస్థపైనే కాకుండా, తన సొంత సామర్థ్యంపై మరియు ఆత్మవిశ్వాసంపై నమ్మకాన్ని కోల్పోతాడు. జీవిత గమనంలో ఎదురయ్యే ప్రతి సవాలును, వైఫల్యాన్ని భగవంతుడు నా మొర ఆలకించలేదు అనే తీవ్ర నిరాశావాద కోణంలోనే చూస్తాడు. నిజానికి ఇది సదరు భక్తి యొక్క లోపం కాదు, సమాజం భక్తిని అర్థం చేసుకోవడంలో తలెత్తిన ప్రాథమిక వైజ్ఞానిక పొరపాటు మాత్రమే.ఈ సందర్భంలో చారిత్రక ఆధ్యాత్మిక గ్రంథమైన భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి ఉపదేశించిన సార్వజనీన సూత్రాలను మనం పునఃసమీక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కర్మణ్యేవాధికారస్తేమాఫలేషుకదాచన అంటే, కేవలం కర్మలను (బాధ్యతలను) నిర్వర్తించడంలోనే నీకు హక్కు ఉంది కానీ, వాటి ఫలితాలపై ఏమాత్రం అధికారం లేదు అని కృష్ణుడు అత్యంత స్పష్టంగా ప్రకటించాడు. సమాజ హితాన్ని కోరే నిజమైన భక్తుడు లేదా సాధకుడు ఎన్నడూ తక్షణ ఫలితం కోసం ప్రాకులాడడు, కేవలం తన కర్తవ్య నిర్వహణ కోసమే అంకితభావంతో పనిచేస్తాడు. ఫలితాన్ని ప్రకృతి లేదా దైవ నిర్ణయానికి వదిలివేసి, తన వంతు ప్రయత్నాన్ని వంద శాతం నిజాయితీతో ప్రదర్శించడమే భక్తి యొక్క అసలైన మూలస్తంభం. ఇక్కడ ఎటువంటి బాహ్య అద్భుతాల కోసం ఆరాటం లేదు, కేవలం అహంకారాన్ని వీడి తనను తాను సత్కర్మలకు అర్పించుకోవడం మాత్రమే కనిపిస్తుంది.భారతీయ సాంస్కృతిక చరిత్రను పరిశీలిస్తే, మీరాబాయి శ్రీకృష్ణుడిని తన సర్వస్వంగా భావించి జీవితాంతం ఆరాధించింది. ఆమెకు లౌకిక పరమైన రాజ్యాధికారాలు లేవు, భౌతిక సంపద అంతకన్నా లేదు, పైగా రాజకుటుంబం నుండి అనేక ఆంక్షలు, కష్టాలు ఎదురయ్యాయి. అయినప్పటికీ ఆమె అంతరంగ భక్తి ఏనాడూ నాకు ఐహిక సుఖాలు ప్రసాదించు అని దైవాన్ని యాచించలేదు. ఆమె మధుర కీర్తనల్లో ప్రతిబింబించేది స్వార్థపూరిత కోరిక కాదు, అపరిమితమైన ప్రేమతో కూడిన సంపూర్ణ శరణాగతి మాత్రమే.అదేవిధంగా, కర్ణాటక సంగీత పితామహులైన త్యాగరాజ స్వామి రామభక్తి సారామృతంలో లీనమై, నాటి రాజ్యాస్థానాలు ఆశ చూపిన అపార సంపదలను, వైభవాలను తృణప్రాయంగా తిరస్కరించారు."నిధి చాల సుఖమా, రాముని సన్నిధి సేవ సుఖమా..."అని ఆయన అలపించిన అమర కీర్తన నేటి ఆధునిక భోగ విలాసాల సమాజానికి ఒక కనువిప్పు. భక్తి అనేది భౌతిక సంపదల



చేకూర్పు కోసం, ఇంద్రజాల అద్భుతాల ప్రదర్శన కోసం కాదు, కేవలం దైవ సాన్నిధ్యంలో లభించే మానసిక ప్రశాంతత కోసమేనని ఈ మహానుభావులు నిరూపించారు.గతంలో శ్రీరామకృష్ణ పరమహంస వ్యక్తపరిచిన ఒక అద్భుతమైన విశ్లేషణను మనమిక్కడ స్మరించుకోవాలి. నీటిపై నడవడం, గాలిలో తేలడం లేదా శూన్యం నుండి వస్తువులను సృష్టించడం అద్భుతాలు కావు, నిత్యం క్రోధంతో రగిలిపోయే ఒక సాధారణ మనిషి మనసులో కరుణ, క్షమాగుణం, నిస్వార్థ ప్రేమ మేల్కొనడమే విశ్వంలోకెల్లా అతి పెద్ద అద్భుతం అని ఆయన ఉద్ఘాటించారు. తీవ్ర కోపిష్టిగా ఉన్న వ్యక్తి శాంతమూర్తిగా మారడం, స్వార్థ చింతనతో బతికేవాడు పరోపకారిగా రూపాంతరం చెందడం, నిరాశానిస్పృహల్లో మునిగిపోయిన బలహీనుడు ఆత్మస్థైర్యాన్ని కూడగట్టుకోవడం ఇవే నిజమైన పరిణామాత్మక అద్భుతాలు. భక్తి మనలను బాహ్య ప్రపంచంలో జరిగే మాయాజాలాల వైపు పరుగులు తీయమని చెప్పదు, మన అంతరంగంలో నిగూఢంగా ఉన్న సత్శక్తిని మేల్కొల్పమని ప్రబోధిస్తుంది.నిశితంగా పరిశీలిస్తే, ప్రతి తల్లి తన బిడ్డల భవిష్యత్తు కోసం చేసే అహర్నిశల త్యాగం ఒక సామాజిక అద్భుతమే. తీవ్రమైన కరువు పరిస్థితుల్లోనూ దేశానికి అన్నం పెట్టడానికి రైతు మళ్లీ విత్తనం చల్లే ధైర్యం చేయడం ఒక మహోన్నత అద్భుతమే. జీవితంలో ఘోరంగా ఓడిపోయిన ప్రతి సామాన్యుడు మళ్లీ ఆత్మవిశ్వాసంతో లేచి నిలబడే ప్రతి క్షణం ఒక అద్భుతమే. ఇలాంటి మానవీయ అద్భుతాలు నిత్యం మన కళ్ల ముందే జరుగుతున్నా, వాటిని గుర్తించే హృదయ సంస్కారాన్ని సమాజం కోల్పోతోంది. ఆ కోల్పోయిన అంతఃదృష్టిని తిరిగి పొందడమే భక్తి యొక్క అసలైన అంతిమ లక్ష్యం.నిజానికి భక్తి అనేది కేవలం వారానికి ఒకసారి గుడికి వెళ్లడానికో, పండుగలకు పూజలు చేయడానికో పరిమితమైనది కాదు, అది ఒక ఉన్నతమైన జీవన విధానం. ఇచ్చిన మాటను ప్రాణప్రదంగా నిలబెట్టుకోవడంలో భక్తి ఉంటుంది, తోటి మానవుడి కష్టాన్ని చూసి చలించి సాయం చేయడంలో భక్తి ఉంటుంది, సమాజంలో అత్యంత నిజాయితీగా మన విధులను నిర్వహించడంలో నిజమైన భక్తి దాగి ఉంటుంది. బాహ్య చమత్కారాల కోసం ఎదురుచూసే మూఢత్వాన్ని వీడి, మనం నిత్యం చేసే ప్రతి చిన్న పనిలోనూ మానవత్వాన్ని, నిష్కల్మషమైన ప్రేమను నింపడమే సత్యమైన భక్తి. దైవం మన కోసం ఏదో చేయాలని కాదు, మనం దైవత్వపు విలువలతో సమాజంలో ఆదర్శంగా జీవించాలని భక్తి మార్గం ఆకాంక్షిస్తోంది.సారాంశమేమిటంటే, భక్తి అనేది స్వార్థపూరిత లావాదేవీల వేదిక కాదు, అది ఒక పవిత్రమైన ప్రేమ ప్రవాహం. ఫలితాల కోసం దైవంతో చేసే బేరసారాల ప్రక్రియ అసలే కాదు, అది అహంకార విసర్జనతో కూడిన సంపూర్ణ శరణాగతి. అద్భుతాల కోసం బాహ్య ప్రపంచంలో అన్వేషణలు చేయడం మానేసి, మన లోపల దాగి ఉన్న మానవత్వాన్ని, కరుణను మేల్కొల్పినప్పుడు మన దైనందిన జీవితమే ఒక నిరంతర అద్భుతంగా మారుతుంది. భగవంతుడు మన లౌకిక కోరికలను తీర్చే మేనేజర్ కాదు, మన హృదయాలను సంస్కరించే ఒక శిల్పి. కోరికల పెద్ద చిట్టాతో దేవాలయాల గుమ్మం ఎక్కే భ్రమలను వీడి, కృతజ్ఞతా భావంతో, నిర్మలమైన చిత్తంతో దైవసన్నిధిలో నిలబడితే, అక్కడ మనకు లభించే అతి పెద్ద అద్భుతం మన లోపల రూపాంతరం చెందిన ఒక ఉత్తమ మానవుడే.



డా .సూర్యదేవర
రామకృష్ణ ,
9490754169

## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులు

సీతారామ ఎత్తిపోతల పథకంతోపాటు సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన సమస్యలను మంత్రి ఉత్తమ్ దృష్టికి తుమ్మల తీసుకెళ్లారు. రేపు మంత్రి ఉత్తమ్ ప్రాజెక్ట్ సందర్శన వెళ్తున్న నేపథ్యంలో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్‌అండ్‌సీసీ) అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ)కు సంబంధించిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉండటంతో మార్చి 2023 నుంచి ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన సంగతిని గుర్తుచేశారు. ఈ న్యాయపరమైన చిక్కులు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా, పర్యావరణ అనుమతులు మంజూరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సమన్వయంతో పనిచేస్తూ, కేంద్ర మంత్రులు, శాఖలు, అధికారుల వద్ద అన్ని విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అనుమతులు లభించిన వెంటనే పనులు పునఃప్రారంభమై, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక రైతాంగానికి పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సీతారామ ఎత్తిపోతల పథకంలో పంప్‌హౌస్-1, పంప్‌హౌస్-2 మధ్య దోమలవాగుపై ప్రస్తుతం ఉన్న 0.20 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.50 టీఎంసీలకు పెంచే ప్రతిపాదనపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో చర్చించినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నిల్వ సామర్థ్యం పెరిగితే ఎత్తిపోతల పథకం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని, రెండు పంప్‌హౌస్‌ల మధ్య నీటి లభ్యత స్థిరంగా ఉంటుందని మంత్రి వివరించారు. ఈ ప్రతిపాదనకు నీటిపారుదల శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని, కార్యరూపంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని మంత్రి తుమ్మల వెల్లడించారు.

## మేడిగడ్డపై కేంద్రం తీరు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ మంత్రి 30 శాతం వసూళ్లు చేస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలకు చేస్తున్న పనులకు పొంతన లేదు. కాళేశ్వరంపై ఆయన పగబట్టి వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ఇంజినీర్లు ఇచ్చిన నివేదికను బయటపెట్టాలని కెటిఆర్ ఢిల్లీలో మీడియాతో అన్నారు. గత రెండేళ్లలో కేసీఆర్ ఏ ఒక్కరి పేరు పెట్టి విమర్శలు చేయలేదు. రేవంత్‌కు మాత్రం.. కేసీఆర్ పేరు తలవని రోజు లేదు. రెండు రోజులు దిల్లీలోనే ఉన్న సీఎం.. ఎన్డీఎస్ఏ అధికారులను ఎందుకు కలవలేదన్నారు. ఎన్డీఎస్ఏ ప్రాథమిక నివేదికకు.. తుది నివేదికకు చాలా వ్యత్యాసం ఉంది. మేడిగడ్డపై చూపిన శ్రద్ధ.. మిగతా రాష్ట్రాలపై ఎందుకు చూపలేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ పనితీరును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. ఎల్‌నినో పరిస్థితుల్లోనూ నీటి సమస్య రాకుండా ఆ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ క్లిష్ట సమయంలోనూ పట్టిసీమ నుంచి నీటిని ఎత్తిపోస్తూ రైతుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తోందని చెప్పారు. ఈ విషయంలో ఆ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత.. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వట్లేదన్నారు. సముద్రంలోకి పోయే నీటి వినియోగానికి ఏపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసి ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని కలిసింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఆదిలాబాద్ నుంచి మాజీ మంత్రి జోగురామన్న, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతోపాటు సీసీఐ సాధాన సమితి సభ్యులను అందరినీ తీసుకొని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామిని కలిశామని అన్నారు. 1980వ దశకంలో ఏర్పాటు చేయబడ్డ సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఎ÷-లాంట్ ఒకదశలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని అన్నారు. రాబోయే 100 సంవత్సరాల వరకు మీకు మైన్ స్టోన్ రిజర్వ్‌లు కూడా మీకు ఉన్నాయి.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 16-7-2026


THE NANO JUNIOR COLLEGE


# విద్యార్థుల భవిష్యత్తుతో "ది నానో" కాలేజీ యాజమాన్యం చెలగాటం




- ఇంటర్మీడియట్ బోర్డ్ అనుమతులు నిల్... అయినా కొనసాగుతున్న విద్యా వ్యాపారం
- బడంగ్ పేట కేంద్రంగా ది నానో జూనియర్ కాలేజీ యాజమాన్యం అక్రమాలు అన్ని ఇన్ని కావు
- అనుమతులు లేకపోయినా విద్యార్థుల నుంచి భారీగా ఫీజుల వసూళ్లు
- ప్రచారార్భాటంతో విద్యార్థుల తల్లిదండ్రులకు బురిడీ
- అంధకారంలో విద్యార్థుల భవిష్యత్
- ది నానో కాలేజీ నిర్వహించే భవంతికి మున్సిపల్ బిల్డింగ్ అనుమతులు శూన్యం ...
- ఫైర్ సేఫ్టీ నిబంధనలను తిలోదకాలు
- ఇరుకు గదుల్లో తరగతుల నిర్వహణ... గాలికే విద్యార్థుల భద్రత
- అగ్ని ప్రమాదమంటూ జరిగితే విద్యార్థుల ప్రాణాలకు ముప్పు తప్పదు
- అయినా పట్టని ది నానో జూనియర్ కాలేజీ యాజమాన్యం
- ఇంత జరుగుతున్న పట్టించుకోని ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు
- మున్సిపల్ అనుమతులు లేని బిల్డింగ్ లో కాలేజీ నిర్వహిస్తోన్న చోద్యం చూస్తున్న మున్సిపల్ డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది



**ది నానో జూనియర్ కాలేజీ యాజమాన్య అక్రమాలపై పూర్తి ఆధారాలతో సమగ్ర కథనం రేపటి సంచికలో...**



# జూలై 20 న జరిగే కలెక్టరేట్ ఆఫీస్ధర్నా ను జయప్రదం చేయండి





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** జులై 20 జరిగే చలో కలెక్టరేట్ ఆఫీస్ ధర్నా ను జయప్రదం చేయాలని శివరాంపల్లి బీసీ డబ్ల్యూ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాలు రిలీజ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం శివరాంపల్లి యూనియన్ అధ్యక్షులు పి శ్రీనివాస్, కార్యదర్శి ముడావత్ రేఖ్యా నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై నాలుగు లేబర్ కార్డులను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నది భావ నిర్మాణ కార్మికులకు హక్కుగా అమలు చేయవలసిన సంక్షేమ పథకాలను విస్మరించి ప్రైవేటు బడా కార్పొరేటర్ క ం ె ప నీ ల క ు అప్పజెప్పడం జరుగుతున్నది కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వము నడుస్తూ కార్మికుల తీవ్రంగా అన్యాయం జరుగుతున్నది. హెల్త్ టెస్టుల పేరుతో 750 కోట్ల రూపాయలను దోచిపెట్టింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ టెస్టుల వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేకపోగా, టెస్టులు చేయించుకోకపోతే మీ లేబర్ కార్డు రద్దు అవుతుందని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే లేబర్ అడ్డలపైన కనీస సౌకర్యాలు కల్పించాలని కార్మికులకు ఇండ్లు ఇండ్ల సౌకర్యాలు ఇవ్వాలని.కార్మికుల పిల్లలకు చదువుకునేందుకు స్కాలర్షిప్ లు అందించాలి హెల్పర్ బోర్డు నుండి కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన నిత్యవసర వస్తువులు ఎన్నో రేట్లు పెరిగినాయి విద్య వైద్యం పై కార్మికులకు ఖర్చులు బాగా పెరిగాయి కావున జులై 20న జరిగే రంగారెడ్డి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయవలసిందిగా కార్మికులకు తెలియజేసా రు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి కే శంకర్ కార్మికులు బుగ్గన, పాండు నాయ ఎక్, వీరన్న,విజయ్ కుమార్, ఆకుల యాదయ్య, బాణా వత్ శంకర్,యాదన్న, మండల శంకర్, ప్రభాకర్,క్రాంతి రెడ్డి,శమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రైతుల భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు

## ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా కార్తీక్ రెడ్డి పోరు



గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్ మండలం బహదుర్గూడ గ్రామంలోని నిరుపేద రైతుల భూములను లాక్కోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై స్థానిక రైతాంగం తీవ్ర నిరసన వ్యక్తం చేస్తోంది. రైతులకు జరుగుతున్న ఈ అన్యాయాన్ని అడ్డుకునేందుకు, వారికి పూర్తి మద్దతుగా రాజకీయ, సామాజిక నాయకులు రంగంలోకి దిగారు. రైతుల హక్కుల కోసం బహదుర్గూడలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి ప్రముఖ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్న వ్యవసాయ భూములను రైతుల నుంచి బలవంతంగా గుంజుకోవాలని చూడటం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. స్థానిక రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు. ఈ భారీ నిరసన ప్రదర్శనలో స్థానిక ప్రజలతో పాటు పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు. 118 డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, 119 డివిజన్ అధ్యక్షులు కోణమొల్ల శ్రీనివాస్, ప్రముఖ నాయకులు చెక్కల ఎల్లయ్య, మరియు 118, 119 డివిజన్ల కోఆర్డినేటర్ బుచ్చి రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులకు అండగా నిలిచారు. వారితో పాటు ఈ నిరసనలో రాజేందర్, పరంధాములు, రాహుల్, జనార్ధన్, మల్లేష్ ముదిరాజ్, పరమేశ్వరి, చరణ్, అర్జున్, సాగర్, వెంకట్ రెడ్డి, హనుమంతు, శ్రీకాంత్, రాచమల్ల రమేష్, గౌస్, మురళి గౌడ్, దీపక్ గౌడ్, శివ గౌడ్ లతో పాటు రెండు డివిజన్లు, మండల పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని వీడి, బహదుర్గూడ రైతుల భూముల జోలికి రాకుండా ఉండాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.




# క్యాతనపల్లి కమిషనర్‌గా మురళీకృష్ణ బాధ్యతలు

### మర్యాదపూర్వకంగా కలిసిన చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి



**రామకృష్ణాపూర్ జూలై 15 (క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణిని ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి మాట్లాడుతూ గత పరిణామాలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. మున్సిపల్ అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాజకీయాలకు తావులేకుండా అన్ని వార్డులను సమానంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కు సూచించారు.

**మారుతి ప్రసాద్‌కు ఘన వీడ్కోలు**

బదిలీపై చెన్నూర్ మున్సిపాలిటీకి వెళ్తున్న కమిషనర్ మారుతి ప్రసాద్‌కు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. చైర్‌పర్సన్ గోడిసెల సంధ్యారాణి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, కాంట్రాక్టర్లు ఆయనను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

# నర్కుడ గ్రామంలో ముమ్మరంగా ఎస్ఐఆర్ డోర్ టు డోర్ అవగాహన

### ఓటరు నమోదుపై సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ పిలుపు



గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో ఓటరు జాబితా పారదర్శకత, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియపై విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో గ్రామంలోని 3, 4, 6, 7 వార్డులలో ఎస్.ఐ.ఆర్ డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాన్ని బుధవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలను సమర్పించడం ద్వారా ఓటరు జాబితాను పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఈ ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఓటు హక్కు నమోదు, సవరణలపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని, గ్రామాల్లో సర్వే చేస్తున్న బూత్ లెవల్ అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్కుడ గ్రామ ఉపసర్పంచ్ మహేష్ ముదిరాజ్, వార్డు సభ్యులు చౌట రాజు, బూరుకుంటా నాగరాజు, విష్ణు వినోద్ పాల్గొన్నారు. వారితో పాటు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్న బూత్ లెవల్ అధికారులు మల్లీశ్వరి, రవళి, అమృత, శివలీల మరియు స్థానిక నాయకులు తొంట అశోక్, లింగం నవీన్, గుడెపు లక్ష్మణరావు, హిరేకర్ శివాజీ, నిరటి కృష్ణ, కుంచ రక్షిత్, నీరటి అశోక్, పాండు యాదవ్, జగదీష్, శ్రీనాథ్ యాదవ్, వినోద్, నాని తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 గురువారం 16-7-2026

# ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అద్దె వాహనాల కార్లతో ర్యాలీ

## యజమానుల ఆందోళన

### నెలవారీ అద్దె పెంచాలి.. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### జిల్లా అద్దె వాహనాల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ విజ్ఞప్తి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో అద్దె ప్రాతిపదికన వాహనాలు నడుపుతున్న యజమానుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట బుధవారం జిల్లా అద్దె వాహనాల సంఘం ఆధ్వర్యంలో తమ కార్ల తో ర్యాలీ నిర్వహించి,భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న అద్దె ప్రాతిపాదికన పనిచేస్తున్న కార్ల యజమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వాహన యజమానులు, డ్రైవర్లు, సంఘం నాయకులు నిరసనలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అద్దె వాహనాల సంఘం అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ.... ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ శాఖలకు అద్దెకు వాహనాలు అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో కీలక భాగస్వాములుగా పనిచేస్తున్నప్పటికీ తమ సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాలు గడుస్తున్నా నెలవారీ అద్దెను ప్రభుత్వం పెంచలేదని, అదే సమయంలో డీజిల్ ధరలు, వాహనాల విడిభాగాల ధరలు, టైర్ల ధరలు, ఇంజిన్ ఆయిల్, బీమా ప్రీమియంలు, ఫిట్‌నెస్ ఫీజులు, రోడ్ ట్యాక్స్, డ్రైవర్ల వేతనాలు, వాహనాల మరమ్మతుల ఖర్చులు విపరీతంగా పెరిగాయని ఆయన తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం చెల్లిస్తున్న పాత అద్దెతో వాహనాలను నడపడం అసాధ్యంగా మారిందని, అనేక మంది వాహన యజమానులు బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థల నుంచి తీసుకున్న రుణాల వాయిదాలు సకాలంలో చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబ పోషణ కూడా భారంగా మారిందని, పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, ఇతర కుటుంబ అవసరాలు తీర్చుకోవడం కష్టసాధ్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ శాఖలకు వాహనాలు అందించడంలో ఎప్పుడూ వెనుకడుగు వేయలేదని, అధికారులు పర్యటనలు, అభివృద్ధి కార్యక్రమాలు, అత్యవసర పరిస్థితులు, ఎన్నికలు, విపత్తుల సమయంలో రాత్రింబవళ్లు సేవలందిస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ తమ కష్టాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తమ దయనీయ పరిస్థితిని అర్థం చేసుకుని నెలవారీ అద్దెను ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా పెంచాలని, పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని, భవిష్యత్తులో బిల్లుల చెల్లింపులో జాప్యం జరగకుండా ప్రత్యేక విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించి వేలాది మంది వాహన యజమానుల కుటుంబాల్లో వెలుగు నింపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ...., ప్రభుత్వానికి అద్దె వాహనాలు అందిస్తున్న యజమానులు నేడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అద్దె రేట్లు ప్రస్తుత పరిస్థితులకు ఏమాత్రం సరిపోవడం లేదని, పెరుగుతున్న నిర్వహణ వ్యయంతో వాహనాలను నడపడం భారంగా మారిందని తెలిపారు.అధికారుల పర్యటనలు, వైద్య, విద్య, రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్, పోలీస్, ఎన్నికలు తదితర అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో అద్దె వాహనాలే ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రభుత్వం సేవలను వినియోగించుకుంటున్నప్పటికీ వాహన యజమానుల సమస్యల పరిష్కారంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.అద్దె రేట్లను వెంటనే పెంచడంతో పాటు పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, వాహనాల నిర్వహణ వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక జీవో జారీ చేయాలని, ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల విధానంపై సమగ్ర సమీక్ష నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకోకపోతే జిల్లా స్థాయిలో ప్రారంభమైన ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వాహన యజమానులు చేతుల్లో స్టీరింగ్ మీదనుంచే తమ సమస్యలను నినాదాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. అద్దె రేట్లు పెంచాలి, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి, “వాహన యజమానులను ఆదుకోవాలి, జై డ్రైవర్ అన్న, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి అంటూ నినాదాలు చేశారు.ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లపై త్వరగా స్పందించి సానుకూల నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రహమాన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శంకర్, అద్దె వాహనాల సంఘం నాయకులు బాలరాజ్ గౌడ్, నరేందర్ , రామకృష్ణ, శ్రీధర్, అశోక్, సందీప్, కాశీ, కురుమూర్తి, వినోద్ , శంకర్ వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అద్దె వాహనాల యజమానులు, డ్రైవర్లు, సభ్యులు, జిల్లాలోని పలు మండలాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళనను కొనసాగిస్తామని సంఘం నాయకులు స్పష్టం చేశారు.



# ప్రపంచ యోగా పోటీల సిల్వర్ మెడలిస్ట్ సతీష్‌కు ఘన సన్మానం

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందనలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ప్రపంచ యోగా పోటీలలో రజత పతకం (సిల్వర్ మెడల్) సాధించి అంతర్జాతీయ స్థాయిలో దేశ కీర్తిని పెంపొందించిన యోగా క్రీడాకారుడు సతీష్ కు ఘన సన్మానం జరిగింది. స్థానిక నాయకులు గోకరి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ అభినందన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ యోగా విజేత సతీష్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేకంగా అభినందించారు. అంతర్జాతీయ వేదికపై రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావడం గర్వకారణమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. భవిష్యత్తులో సతీష్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు వెంకటేష్, నరసింహ గౌడ్, ఉమేష్‌లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సతీష్‌ను అభినందనలతో ముంచెత్తారు.

# నాటు సారా కేంద్రంపై పోలీసుల దాడి

### 3 లీటర్ల నాటు సారా స్వాధీనం.. వ్యక్తి అరెస్టు





**క్రైమ్ మిర్రర్ , హుజూర్ నగర్ :** అక్రమంగా నాటు సారా విక్రయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో మఠంపల్లి మండలం లాలీ తండా గ్రామానికి చెందిన బానోత్ భగ్నా అను వ్యక్తి తన టీవీఎస్ వాహనం పై సారా ను తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనం ను సీజ్ చేసి 3 లీటర్ల సారా ను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తి పై కేసు నమోదు చేశామని అన్నారు.అనంతరం ఆ వ్యక్తి కి చెందిన సారా తయారీ కి వినియోగించే 400 లీటర్ల బెల్లం పానకం ను స్వాదీనం చేసుకుని ధ్వంసం చేయడమైనదన్నారు. అక్రమంగా నాటుసారా తయారీ, విక్రయాలు, రవాణా చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎస్ఐ హెచ్చరించారు.ఈ దాడులలో కానిస్టేబుల్స్ గురువయ్య, గోపి రెడ్డి , డ్రైవర్ ఉపేందర్ లు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుడి కుమారుడు డీఎస్పీ కావడం గర్వకారణం: జీఎం రాధాకృష్ణ

### గ్రూప్-1 విజేత ప్రవీణ్‌కుమార్‌కు ఘన సన్మానం

**మందమర్రి, జూలై 15 (క్రైమ్ మిర్రర్):** సింగరేణి కార్మికులు గనుల్లో రక్షణ సూత్రాలు పాటిస్తూ సురక్షితంగా విధులు నిర్వహించడంతో పాటు, తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మందమర్రి ఏరియా కేకే ఓపెన్ కాస్ట్ మైన్ లో కన్వేయర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న డి.రవీందర్ కుమారుడు డి.ప్రవీణ్‌కుమార్ ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో డీఎస్పీ గా ఎంపికయ్యారు. పెద్దపల్లి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్న ప్రవీణ్‌కుమార్‌తో పాటు ఆయన తండ్రి రవీందర్‌ను బుధవారం జీఎం కార్యాలయంలో రాధాకృష్ణ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఒక సాధారణ కార్మికుడు తన కుమారుడిని ఉన్నత స్థాయికి చేర్చడం అభినందనీయమన్నారు. డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్‌కుమార్ సమాజానికి ఉత్తమ సేవలు అందిస్తూ, వృత్తి జీవితంలో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.కార్మికులు కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్ పాల్గొన్నారు.



# ఉద్యమకారుల త్యాగాలను గుర్తించండి

### నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద టియుటివి బహిరంగ సభ

### ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ ఏర్పాటు.. లింగస్వామి అధ్యక్షుడు

### గుర్తింపు కార్డులు ఇళ్ల స్థలాలు పింఛన్లు డిమాండ్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో జరిగిన కార్యక్రమం తెలంగాణ సాధనలో ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక డిమాండ్ చేసింది.ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో ఆదివారం నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద టియుటివి ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు టియుటివి గౌరవ అధ్యక్షులు నరాల సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్త కమిటీని ప్రకటించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ: అధ్యక్షులు:తెల్లగొర్ల లింగస్వామి, ఉపాధ్యక్షులు మారగాని అంజయ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధల వెంకటరత్నం, కోశాధికారి కాపర్తి నరసింహాచారి, మహిళా అధ్యక్షురాలు తమ్మిశెట్టి మమత, మైనార్టీ అధ్యక్షులు షేక్ కాసిం సాహెబ్ గౌరవ అధ్యక్షులు కట్టెకోళ్ల చిన్నికృష్ణ, చిలకబత్తిని వీరబాబు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్టెకుల వెంకటేశ్వర్లు, ప్రకటించారు నేలకొండపల్లి మండల కమిటీ: అధ్యక్షులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుణగంటి రామ్మూర్తి, కోశాధికారి తేజవత్ బిక్షం, ఉపాధ్యక్షులు చిలకల భూషయ్య, గౌరవ అధ్యక్షులు బొడ్డు బాబురావు సభను ఉద్దేశించి టియుటివి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వంపై కీలక డిమాండ్లు చేశారు.ఉద్యమకారులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి,250 చదరపు గజాల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించాలి పింఛన్లు మంజూరు చేయాలి ఉద్యమకారుల పిల్లలకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలి నిజమైన ఉద్యమకారులను గుర్తించి వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గండికోట సుబ్రహ్మణ్యం, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముక్కా సత్యనారాయణ, మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి షేక్ సుభాన్ తో పాటు జిల్లా నలుమూలల నుండి ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వం ఇకనైనా కళ్లు తెరిచి ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని సభ తీర్మానించింది.

# క్యూ లె క్స్ న్యూసెన్స్ దోమల పై డ్రోన్ యుద్ధం


### గుర్రపు డెక్క తొలగింపు కోసం ఆధునిక యంత్రాలు ..త్వరలో టెండర్లు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మూసీ నదిలో మళ్లీ పెట్రేగిపోతున్న గుర్రపు డెక్క, రక్తాన్ని పీల్చే క్యూలెక్స్ న్యూసెన్స్ దోమలను నివారించడానికి జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ జోన్ అధికారులు డ్రోన్ యుద్ధం ప్రకటించారు. బుధవారం ఉదయం సీనియర్ ఎంటమాలజీ అధికారి గంగప్ప ఆధ్వర్యంలో డ్రోన్ ఆపరేషన్ జరిగింది. డ్రోన్ ద్వారా అత్తాపూర్ నుంచి బాపు ఘాటు వరకు ఉన్న మూసీ నది తీర ప్రాంతంలో మస్కిటో లార్వి సైడ్ ఆయిల్ ను స్ప్రే చేశారు. గుర్రపు డెక్కన్ పూర్తిగా తొలగించి క్యూలెక్స్ దోమలను నివారించడానికి అవసరమైన ఆధునిక యంత్ర సామాగ్రిని సమకూర్చుకుంటున్నట్లు సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప వెల్లడించారు. ఫ్లోటేడ్ ట్రాష్ కలెక్టర్, హిటాచి యంత్రాలను కొనుగోలు చేయడానికి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. గుర్రపు డెక్క చాటున పెరిగే టూ క్యూలెక్స్ దోమలు రక్తాన్ని పీల్చి న్యూసెన్స్ సృష్టిస్తాయి తప్ప రోగాల వ్యాప్తిని కలుగ చేయదని సీనియర్ ఎంటమాలజిస్ట్ గంగప్ప స్పష్టం చేశారు.

# మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో హైదరాబాద్ మెట్రో పాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండిఏ) ఆధ్వర్యంలో నూతంగా చేపడుతున్న పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ బుధవారం స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రై నేజీ వ్యవస్థ ఆధునీకరణ, పార్కుల సుందరీకరణ పనుల పురోగతిని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పట్ల సంతృపిత వ్యక్తం చేసిన ఆయన నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి జాప్యం చేలకుండా నిర్ణీత గడువులోగా ఈ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని హెచ్ఎండిఏ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను ఆయన కఠినంగా ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌ను, ప్రతి కాలనీని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీ వాసుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసమే హెచ్ఎండిఏ ప్రత్యేక నిధులతో ఈ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు. కాలనీ వాసులు తమ దృష్టికి తెచ్చిన మరికొన్ని చిన్న తరహా సమస్యలను సైతం వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు. ఎమ్మెల్యే పర్యటనలో తమ కాలనీ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని హౌసింగ్ బోర్డు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అధికారులు, అడికే రాజు, డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, టి. ప్రేమ్ గౌడ్, సరికొండ వెంకటేష్, కాశి గారి యాదగిరి నేత, సోమ శ్రీనివాస్ గుప్తా, బాస శ్రీనివాస్ నేత, కళ్లెం లక్ష్మారెడ్డి, ఎల్లప్ప, యాంజల శేఖర్ నేత, సిరిసాల నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, హౌసింగ్ బోర్డు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



## సీసీ రోడ్లు దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ మార్గాల్లో యూజీడీ పనులు

### అధికారులకు కౌన్సిలర్ నూకల కవిత సూచన

**మిర్యాలగూడ, జులై 15 (క్రైమ్ మిర్రర్):** పట్టణంలోని హౌసింగ్‌బోర్డు--సబ్‌జైలు రహదారిలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను కౌన్సిలర్ నూకల కవిత వేణుగోపాల్‌రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సమస్య తీవ్రతను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) దృష్టికి తీసుకెళ్లగా, ఎస్టీపీ--2 ప్లాంట్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎస్టీపీ--2 మెయిన్ ట్రంక్ పరిధిలోని 4, 5, 6, 7, 15, 16, 17, 18, 19, 20, 21, 36, 37, 38, 46, 47 వార్డులకు చెందిన వడ్డెరగూడెం, బాపూజీనగర్, రెడ్డికాలనీ, ఇస్లాంపురం, కలాల్‌వాడ, పెద్దబజార్, కుండలబజార్, కూరగాయల మార్కెట్, ముత్తిరెడ్డికుంట, సుందర్‌నగర్, విద్యానగర్, హౌసింగ్‌బోర్డు, ఇంది రమ్మకాలనీ, ఈదులగూడెం ప్రాంతాల్లో డ్రైనేజీ పైపులు పూర్తిగా నిండిపోయినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు.కొత్త పైప్‌లైన్ ఏర్పాటు సమయంలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లను తవ్వకుండా, ప్రత్యామ్నాయ మార్గాల్లో యూజీడీ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను కౌన్సిలర్ నూకల కవిత ఆదేశించారు.

## జూలై 20న జరిగే ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేద్దాం



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** కార్మికుల సమస్యలపై అందరం ఐక్యంగా పోరాడి పరిష్కరించుకుం దామని భవన నిర్మాణ కార్మిక సంఘం కాళీమందిర్ బివోసీడబ్ల్యూయ అడ్డా యూనియన్ అధ్యక్షులు బాకీ అశోక్, కార్యదర్శి గొంగూర వెంకటయ్యలు అన్నారు. జూలై 20న జరిగే ఛలో కలెక్టరేట్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయాలని బుధవారం కాళీమందిర్ అడ్డా వద్ద బీఓసీడబ్ల్యూ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథు లుగా హాజరైన వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులపై నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. భవన నిర్మాణ కార్మికులకు హక్కుగా అమలు చేయవలసిన సంక్షేమ పథకాలను విస్మరించి పై వేటు బడా కార్పొరేటర్ కంపెనీలకు అప్పజెప్పడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభ్వు అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తూ కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేస్తుందన్నారు. సీఎస్‌సీ హెల్త్ టెస్ట్‌ల పేరుతో 750 కోట్ల రూపాయలను దోచిపెట్టింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్నారు. ఈ టెస్టుల వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేకపోగా, టెస్టులు చేయించుకోకపోతే మీ లేబర్ కార్డు రద్దు అవుతుందని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే లేబర్ అడ్డలపైన కనీస సౌకర్యాలు కల్పించాలని కార్మికులకు ఇండ్లు, ఇండ్ల సౌకర్యాలు ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు చదువుకునేందుకు స్కాలర్‌షిప్‌లు అందించాలని, హెల్పర్‌బోర్డు నుంచి కార్మికులకు ఫించన్ సౌకర్యం కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన నిత్యవసర వస్తువులు ఎన్నో రేట్లు పెరిగాయన్నారు. విద్య, వైద్యం పై కార్మికులకు ఖర్చులు బాగా పెరిగాయన్నారు. ఈ నెల 20న జరిగే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు మధు, బింశప్ప, ఆనంద్, కురువ మల్లేష్, కురువ బాలప్ప, రాములు, శ్రావణ్‌కుమార్, పక్కిరప్ప, ఉషనప్ప, బసప్ప, రాములు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్‌లో నిర్లక్ష్యానికి తావివ్వొద్దు

### ఆరోగ్య ఉపకేంద్రాలను జాతీయ ప్రమానాలకు తీర్చిదిద్దాలి..

### ప్రతి బుధ, శనివారాల్లో టీకా కార్యక్రమాలపై ప్రత్యేక పర్యవేక్షణ: డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్

**మంచిర్యాల, జులై 15 (క్రైమ్ మిర్రర్) :** జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాలను జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మిట్టపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రం, కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇందారం ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.మిట్టపల్లి ఉపకేంద్రంలో స్థానిక సర్పంచ్, జిల్లా క్వాలిటీ మేనేజర్ రాజ్‌కుమార్, మౌనిక, వైద్యులు, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులతో సమావేశమై ఆరోగ్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఉపకేంద్రాన్ని జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం అక్కడ నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఇందారం ఆరోగ్య ఉపకేంద్రంలో స్థానిక సర్పంచ్ ఎం.డి. ఫయాజ్, ఉపసర్పంచ్ శివకుమార్, వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి గర్భిణుల నమోదును వంద శాతానికి పూర్తి చేయాలని ఆదేశించారు. టీకాల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే వ్యాక్సినేషన్ కార్యక్రమాలను జిల్లా అధికారు లు, ప్రోగ్రాం అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రతి సెషన్‌కు




ముందు టీకాలు వేయాల్సిన చిన్నారుల జాబితా సిద్ధంగా ఉంచాలని, అవసరమైన అన్ని రకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ఒక రోజు ముందుగానే లబ్ధిదారుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలని ఆదేశించారు.వర్షాకాలంలో అంటువ్యా ధుల నివారణకు గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, రోజుకు కనీసం 50 ఇళ్లలో ర్యాపిడ్ ఫీవర్ సర్వే చేపట్టాలని ఆదేశించారు. మలేరియా, డెంగీ నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.అసంక్రమణ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి నమోదు చేయడం, వారికి సమయానికి మందులు అందించడం, అవగాహన కల్పించడం తప్పనిసరిగా చేపట్టాలన్నారు. క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా లక్షణాలున్న వారిని ముందుగానే గుర్తించి మారుమూల ప్రాంతాల్లో మొబైల్ ఎక్స్‌రే యంత్రాల ద్వారా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వెంకటసాయి, వైద్యులు, ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పిజేటిఏయూ రీసెర్చ్ స్కాలర్స్‌కు పెంచిన స్టైపెండ్ ఇంకా అందని ద్రాక్షేనా? ...

### ఐసీఏఆర్ ఫౌండేషన్ డే రోజునైనా ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని విద్యార్థుల విజ్ఞప్తి

గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజేటిఏయూ)లో పీజీ, పీహెచ్‌డీ రీసెర్చ్ స్కాలర్స్‌కు పెంచిన స్టైపెండ్ అమలుపై నెలకొన్న అనిశ్చితి మరోసారి చర్చనీయాంశంగా మారింది. గతంలో విద్యార్థులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య గారు, రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్, అధ్యాపకులు, మీడియా సమక్షంలో 2026 మార్చి 16వ తేదీన పెంచిన స్టైపెండ్ విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తాం అని హామీ ఇచ్చారు. ఆ హామీని విశ్వసించిన విద్యార్థులు తమ దీక్షను విరమించారు. అయితే ఆ హామీ ఇచ్చి ఐదు నెలలు గడిచినా, ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా పెంచిన స్టైపెండ్ విద్యార్థుల ఖాతాల్లో జమ కాలేదని రీసెర్చ్ స్కాలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశోధన కొనసాగిస్తూనే పెరిగిన ఫీజులు, హాస్టల్, మెస్, పరిశోధనా ఖర్చులు భరించడం విద్యార్థులకు రోజురోజుకూ భారంగా మారుతోందని వారు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, జూలై 16న ఐసీఏఆర్ ఫౌండేషన్ డే జరగనుంది. గతంలో కూడా 16వ తేదీన హామీ ఇచ్చిన నేపథ్యంలో, కనీసం దేశ వ్యవసాయ పరిశోధనకు ప్రతీకగా నిలిచిన ఐసీఏఆర్ ఫౌండేషన్ డే రోజునైనా ఆ హామీకి న్యాయం జరుగుతుందని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దేశ వ్యవసాయ పరిశోధనకు అంకితమైన రోజునే పరిశోధక విద్యార్థులకు న్యాయం జరిగితే, అది దేశవ్యాప్తంగా ఒక సానుకూల సందేశంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు. ఇక మరోవైపు, ప్రామిస్ వర్సెస్ రియాల్టీ, ఎన్‌హ్యాంచడ్ స్టైఫండ్ అనే శీర్షికలతో సోషల్ మీడియా, వాట్సాప్ వేదికల్లో విస్తృతంగా చక్కర్లు కొడుతున్న సందేశాలు యూనివర్సిటీ ఇచ్చిన హామీలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. వాటిలో వ్యంగ్యంగా, స్టైపెండ్ ప్రసంగాల్లో, ప్రెస్ నోట్లలో, ఊహల్లో మాత్రమే జమ అయింది... బ్యాంక్ ఖాతాల్లో మాత్రం కాదు , పరిశోధకులు ఇప్పుడు సహనం, మనుగడ, వేతనం లేకుండా పరిశోధన చేయడంపైనే అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ చేస్తున్నారు వంటి వ్యాఖ్యలు ప్రజల్లో విస్తృత చర్చకు దారితీశాయి. ఈ సందేశాలు విద్యార్థులలో నెలకొన్న తీవ్ర నిరాశ, నెరవేరని హామీలపై ఉన్న అసంతృప్తిని ప్రతిబింబిస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. రీసెర్చ్ స్కాలర్స్ స్పష్టం చేస్తూ మేము ఇప్పటికీ విశ్వవిద్యాలయం, ప్రభుత్వం ఇచ్చిన హామీని గౌరవిస్తున్నాం. అయితే హామీలు అమలు కాకుండా కాలయాపన మాత్రమే కొనసాగితే, ఇకపై తీపి మాటలను కాదు... స్పష్టమైన చర్యలను మాత్రమే నమ్ముతాం అని పేర్కొన్నారు. అలాగే, జూలై 16న కూడా పెంచిన స్టైపెండ్ అమలుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోతే, రాష్ట్రవ్యాప్తంగా పీజీ, పీహెచ్‌డీ రీసెర్చ్ స్కాలర్స్‌ను ఏకం చేసి, ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా భారీ ఉద్యమాన్ని ప్రారంభిస్తామని ఏకధాటిగా పేర్కొన్నారు. వ్యవసాయ పరిశోధనకు తమ జీవితాలను అంకితం చేసిన విద్యార్థులను నిరాశపరచడం తెలంగాణ వ్యవసాయ భవిష్యత్తుకే నష్టం అని వారు పేర్కొన్నారు. పరిశోధక విద్యార్థులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం పరిపాలనా బాధ్యత మాత్రమే కాదు... అది తెలంగాణ వ్యవసాయ భవిష్యత్తుపై ప్రభుత్వ నిబద్ధతకు కూడా నిదర్శనం.

## నర్కూడ గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటికి SIR కార్యక్రమం

### 52కు పైగా ఫారాల భర్తీ ..అధ్యక్షులు మహేష్ యాదవ్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రంగారెడ్డి జిల్లా పరిధిలోని నర్కూడ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ ఇంటింటికి కార్యక్రమం బుధవారం అత్యంత ఉత్సాహంగా ప్రారంభమైంది. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్తూ అర్హులైన ఓటర్ల వివరాలను సేకరిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం ప్రారంభమైన ఈ కార్యక్రమం రోజంతా నిరంతరాయంగా కొనసాగింది. బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు ప్రతి ఇంటి తలుపు తట్టి ఓటర్లకు అవగాహన కల్పిస్తూ ఫారాలను పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇప్పటివరకు దాదాపు 52కు పైగా ఫారాలను విజయవంతంగా పూర్తి చేయించి, ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించారు. గ్రామంలోని ఓటరు మహాశయులందరూ ఈ ప్రత్యేక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని ఈ సందర్భంగా పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫారాలు నింపడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. నర్కూడ గ్రామంలో జరిగిన ఈ ప్రజా చైతన్య కార్యక్రమంలో నర్కూడ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేష్ యాదవ్, జనరల్ సెక్రటరీ చెంగలి సాయికృష్ణ, నాయకులు కొండ అభిషేక్, నీరటి రాజు, నీరటి శ్రీనివాస్, పాండు చారి, నేరటి రవి మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫారాల భర్తీ ప్రక్రియను పర్యవేక్షించారు.

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

8 | గురువారం | 16-7-2026


# నికార్సైన తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరగాలి

## తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చర్చ గోష్టి లో పలువురు వక్తల డిమాండ్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు భట్టు రాజేందర్ అధ్యక్షతన ఖమ్మం శ్రీధర్ హోటల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూల నుంచి అనేక మంది ఉద్యమకారులు హాజరయ్యారు. 17న హైదరాబాదులో జరగబోయే నల్లగొండ - వరంగల్ - ఖమ్మం జిల్లాల తెలంగాణ ఉద్యమకా రుల సమావేశం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల ఎదుర్కొంటు న్న సమస్యల గురించి చర్చించారు అందరికీ న్యాయం జరగాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ను దేవి రెడ్డి విజయ్ ను డాక్టర్ సయ్యద్ అజీమ్ ను తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ స్వామి ని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి సీనియర్ ఉద్యమకారుడు గోపగాని శంకర్ రావు భట్టు రాజేందర్ నాయక్ రామ్మూర్తి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారుడు బుడియం నరేంద్ర కుమార్ లనుఘనంగా సన్మానించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఉద్యమకారుల యొక్క సమస్యను ప్రభుత్వం చాలాకాలం పెండింగ్ పెట్టకుండా త్వరగా పరిష్కరించాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కాలయాపనం చేయకుండా పరిష్కరించాలని ఉద్యమకారుల సమస్యను ఉంచడం సరైంది కాదని తెలంగాణ రాష్ట్రంలో స్వతంత్ర సమరయోధులకు వారం పది రోజుల్లో వారి సమస్యలను పరిష్కరించారు. కాంద్ర రజనీకాంత్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎల్లన్న గౌడ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మోర్ గోపి ఖమ్మం రూరల్ అధ్యక్షుడు యాకయ్య అశ్వరావుపేట ఇంచార్జ్ బీరెల్లి వాసు మధిర ఇంచార్జ్ ఇనప శీను ఎగ్జిక్యూటివ్ నెంబర్ గాలి రాము పాలేరు వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుమళ్ళపల్లి కాంతమ్మ ఆశయ సాధనకై ఉద్యమిదాం

### సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

### సిపిఎం పార్టీ సభ్యురాలుగా, గృహిణిగా కాంతమ్మ సేవలు అభినందనీయం.



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** పెరుమళ్ళపల్లి కాంతమ్మ ఆశయాలు ముందు తీసుకుపోయేందుకు ఉద్యమించాలని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక ఆరెంపుల గ్రామంలో సిపిఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు, సిఐటియు జిల్లా నాయకులు పెరుమలపల్లి మోహన్ రావు సతీమణి తిరుమల పల్లి కాంతమ్మ నిన్న అనారోగ్యంతో మరణించారు. వారి సంతాప సభను ఈరోజు ఉదయం ఆరెంపుల గ్రామంలో నిర్వహించడం జరిగింది. సంతబ సభకు అధ్యక్షులుగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద ప్రసాద్ వహించగా హాజరైన తమ్మినేని వీరభద్రశీ మాట్లాడుతూ కాంతమ్మ కాలంగా అనారోగ్యంతో మరణించడం దురదృష్టకరమని కాంతమ్మ సిపిఎం పార్టీ సభ్యురాలుగా గ్రామంలో మంచి కృషి చేశారని ఆమె ఆశయాలు ముందు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బండి రమేష్ మాట్లాడుతూ కాంతమ్మ గృహిణిగా పార్టీ సభ్యురాలుగా రెండింటిని సమానంగా నడిపి ఆదర్శంగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబాన్ని మంచిగా నడపడం పాటుగా మోహన్ రావు రాజకీయ జీవితానికి ఆమె చాలా సహకరించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు మధు, సిఐటియు జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్, సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్, చలమాల విటల్, ఉపేందర్, మంగ, దోనోజు లక్ష్మణ చారి, సిపిఎం కమ్మూరు మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి సదానందం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, ఐద్వా డివిజన్ కార్యదర్శి పెండ్యాల సుమతి, మండల కార్యదర్శి ఏటుకూరి పద్మ తదితరులు సంతాప సభలో ప్రసంగించారు. సిఐటియు జిల్లా నాయకులు పెరుమల్లపల్లి మోహన్ రావు,ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గ వీటి సరళ, జిల్లా కార్యదర్శి బండి పద్మ, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, బి ఆర్ఎస్ జిల్లా నాయకులు బెల్లం వేణు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊరటి సుదర్శన్ రెడ్డి, నందిగామ కృష్ణ, పున్నం రమణ తదితరులు కాంతమ్మ భౌతికకాయని సందర్శించారు. వీరితో పాటుగా పార్టీ డివిజన్, మండల, శాఖ నాయకులు కార్యకర్తలు మరియు బంధుమిత్రులు ఈ సంతవసభలో పాల్గొన్నారు.

# ప్రియుడి మోజులో భర్తను బలి చేసిన భార్య!

### ఆరేళ్లుగా కొనసాగిన అక్రమ సంబంధం

### ప్రియుడితో కలిసి దిండుతో ఊపిరాడకుండా హత్య

### దామరాచర్లలో నిందితుల అరెస్టు



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 15:** ప్రియుడి మోజులో భర్తనే బలి చేసిన ఘటన నల్గొండ జిల్లా దామరాచర్ల మండలంలో వెలుగుచూసింది. ఆరేళ్లుగా కొనసాగుతున్న అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా మారాడనే కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో నిందితులైన భార్య, ప్రియుడిని అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ పి.ఎన్.డి. ప్రసాద్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. దామరాచర్ల మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన ఇస్లావత్ సరోజ, చిన్నబోయిన శీనులు గొర్రెల కాపరులుగా పనిచేస్తున్నారు. గొర్రెలు మేపే సమయంలో ఇద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ఆరేళ్లుగా అక్రమ సంబంధంగా కొనసాగుతోంది. ఈ విషయం తెలుసుకున్న సరోజ భర్త ఇస్లావత్ గోవిందు పలుమార్లు హెచ్చరించడంతో అతడిని హత్య చేయాలని ఇద్దరూ కుట్ర పన్నారు. ఈ నెల 11న గోవిందుపై పిడిగుద్దులతో దాడి చేసి, రోకలి బండతో వృషణాలపై తీవ్రంగా కొట్టారు. అనంతరం దిండుతో ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు విచారణలో నిందితులు ఒప్పుకున్నారని సీఐ తెలిపారు. హత్య అనంతరం పరారైన నిందితులను ఈ నెల 14న దామరాచర్ల రైల్వే గేట్ సమీపంలో పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌చార్జి డీఎస్పీ రవి పర్యవేక్షణలో కేసును ఛేదించినట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనబర్చిన వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఏఎస్ఐ జోజి, హెడ్ కానిస్టేబుళ్లు జహిరుద్దీన్, హరినాథ్, కానిస్టేబుళ్లు కె. మధు, ఉదయ్, పూర్ణిమ, చౌడమ్మలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# బాలానగర్ లో ఘనంగా బండి రమేష్ జన్మదిన వేడుకలు

**బాలానగర్, జూలై 15 (క్రైమ్ మిర్రర్):** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఖమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి, ప్రజా నాయకుడు శ్రీ బండి రమేష్ జన్మదిన వేడుకలను బుధవారం బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కె. పుష్పారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షుడు పులి శ్రీకాంత్ పటేల్, జిల్లా అధికార ప్రతినిధి మధుమోహన్ తదితరులు హాజరై కేక్ కట్ చేసి బండి రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పులి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, బండి రమేష్ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న నాయకుడిగా గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా అధ్యక్షులు రేణుక, సాయి భారతి, సుగుణ, ఊర్మిళ్ల, పద్మావతి, శ్వేతా, ఇందిరా, కూకట్పల్లి కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, శ్రీకాంత్ గౌడ్, రవి ముదిరాజ్, దండు రవి గౌడ్, కుమార్, జల శివ, సత్యపాల్ రెడ్డి, రామ్మోహన్ రావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





## బస్తీ సమస్యల పరిష్కారానికి బోనాల ఏర్పాట్లకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు వినతిపత్రం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్ బస్తీల అభివృద్ధి పనులతో పాటు, రాబోయే ఆషాఢ బోనాల పండుగ ఏర్పాట్లపై చర్చించేందుకు కాలనీ ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బస్తీల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తూ ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్ బస్తీలలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, అలాగే రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. రానున్న బోనాల పండుగను పురస్కరించుకుని కాలనీల్లోని ఆలయాల వద్ద భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆలయాల అలంకరణ , విద్యుదీకరణ పనులకు ప్రభుత్వ పరంగా పూర్తి సహకారం అందించాలని కోరడం జరిగింది. కాలనీ ప్రతినిధులు సమర్పించిన వినతిపత్రంపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. బస్తీల్లో నెలకొన్న రోడ్లు, వీధి దీపాల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, నియోజకవర్గంలో బోనాల పండుగ వేడుకలు భక్తులకు ఎలాంటి లోటు లేకుండా అత్యంత ఘనంగా జరిగేలా చూస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ దన్ను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరికొండ వెంకటేష్, సిహెచ్ గోపాల్, ఆవునూరి బాబురావు , ఆయిల అనంతం తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా నిర్మూలనకు పోలీసుల ప్రత్యేక ఆపరేషన్..!!

### అప్పాజిపేటలో పోలీసుల మెరుపు దాడులు

### 5 లీటర్ల గుడుంబా స్వాధీనం, 30 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

### ప్రత్యేక దాడులు కొనసాగుతాయి : ఎస్సై శశాంక్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** అక్రమ గుడుంబా తయారీ, రవాణా, విక్రయాలపై జిల్లా పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతోంది. ప్రత్యేక తనిఖీల్లో భాగంగా భూపాలపల్లి జిల్లా పలిమెల పోలీసు స్టేషన్ పరిధిలోని అప్పాజిపేట గ్రామంలో బుధవారం పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి అక్రమ గుడుంబా తయారీ కేంద్రాన్ని గుర్తించారు. పలిమెల ఎస్సై శశాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన ముప్పై లీటర్ల బెల్లం పానకాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. అక్రమంగా గుడుంబా తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. గ్రామాలు, అటవీ ప్రాంతాలు, శివారు ప్రాంతాల్లో ఎక్కడైనా గుడుంబా తయారీ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతో జిల్లాలో అక్రమ గుడుంబా నిర్మూలనను మరింత ముమ్మరం చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు.



# క్యూర్ బిల్లు 2026

### ఆస్తి పన్ను 3 నుండి 5 రెట్లు పెరిగే ప్రమాదం

### ప్రభుత్వానికి అల్ కాలనీస్ ఫెడరేషన్ కీలక సూచనలు




**గండిపేట(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సరికొత్త క్యూర్ బిల్లు 2026 పై ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ అధ్యక్షతన బుధవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీరు. కిస్మత్‌పూర్, హైదర్షాకోట్ వార్డుల తరపున ఆల్ కాలనీస్ ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొని ప్రజల పక్షాన పలు కీలక సూచనలు, అభ్యంతరాలను ప్రభుత్వానికి సమర్పించారు. ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు, ప్రతినిధి విజయ్ పద్మనాభన్‌లు పాలొని వేలాది గృహ యజమానుల తరపున తమ ఆందోళనను వెలిబుచ్చారు. పట్టణ పాలనను ఆధునీకరించాలనే ప్రభుత్వ ఆలోచనను స్వాగతిస్తూనే, పన్నుల భారంలో సామాన్యుడికి ఇబ్బంది కలగకుండా పారదర్శకత పాటించాలని కోరారు. దాదాపు 70 సంవత్సరాల నాటి పాత ఆన్యువల్ రిటైల్ వాల్యూ విధాన్ని రద్దు చేసి కొత్తగా క్యాపిటల్ వాల్యూ సిస్టమ్ విధానాన్ని బిల్లులో ప్రతిపాదిస్తున్నారన్నారు. జూన్ 5, 2026 నుంచి రిజిస్ట్రేషన్ విలువలు 25 శాతం నుంచి 100 శాతం వరకు పెరగడం, గత 2000 సంవత్సరంతో పోలిస్తే మార్కెట్ ధరలు 500 శాతం నుంచి 600 శాతం వరకు పెరగడంతో ఆస్తిపన్ను కూడా ఏకంగా 3 నుంచి 5 రెట్లు పెరిగే ప్రమాదదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం 150 చదరపు గజాల విస్తీర్ణం ఉన్న ఒక సాధారణ ఇల్లు సంవత్సరానికి రూ.4500 పన్ను చెల్లిస్తుంటే కొత్త సీవీఎస్ విధానం అమలులోకి వస్తే రూ.17000 నుంచి 22000 వరకు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న ఇళ్లకు వార్షిక పనుప్న పెంపును 20 శాతం నుంచి 30 శాతం కంటే మించకుండా పరిమితి విధించాలన్నారు. సీనియర్ సిటిజన్లకు, స్వయంగా నివసిస్తున్న ఇళ్లకు, 100 చదరపు గజాల కంటే తక్కువ ఉన్న పేద, మధ్య తరగతి గృహాలకు పన్ను మినహాయింపులు ఇవ్వాలన్నారు. ఇప్పటికే ఉన్న ఆస్తుదలపై ఈ పద్ధతిని ఒకేసారి కాకుండా దశల వారిగా అమలు చేయాలన్నారు. పన్ను వసూళ్లను పౌర సేవలతో అనుసంధానించాలన్నారు. ప్రతి కాలనీలో చట్టబద్ధమైన రెసిడెనిట్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు ప్రత్యేక ఆర్‌డబ్ల్యూఏ డ్యాష్‌బోర్డును తప్పనిసరి చేయాలన్నారు. నూతన విధానం ద్వారా వచ్చే అదనపు ఆదాయంలో కొంత భాగాన్ని నేరుగా సంబంధిత కాలనీల అభివృద్ధి పనుల కోసం ఆర్‌డబ్ల్యూఏలకు కేటాయించాలన్నారు. పెనాల్టీ వడ్డీని గరిష్టంగా 12% కి పరిమితం చేయాలి. అలాగే పాత బకాయిల కోసం ఒకేసారి అమ్నెస్టీ (వన్-టైమ్ సెటిల్‌మెంట్) పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. పన్నుల చెల్లింపు సులభతరం చేసేందుకు ఆరు నెలల వ్యవధిలో ఒకే పోర్టల్, అలర్ట్ సదుపాయాన్ని తీసుకురావాలన్నారు. నీటి ఎస్క్రో ఖాతాలను ఆడిట్ చేయడంతో పాటు, ప్రతి కుటుంబానికి నెలకు 10 కేఎల్ ఉచిత నీటి పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ప్రజల ప్రాథమిక నివాస గృహానికి రక్షణ కల్పించాలి. ఎటువంటి విచారణ లేకుండా జప్తు చర్యలు తీసుకోకూడదన్నారు. నిర్ణయాలు తీసుకునే 'ఎగ్జిక్యూటివ్ కమిటీ' లో ప్రతినిధులకు కనీసం 2 స్థానాలు కేటాయించాలన్నారు. ఆన్‌లైన్ పన్ను చెల్లింపుల సమయంలోనే అగ్ని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ కల్పించే విధంగా ఆప్షనల్ 'ఆస్తి బీమా' సదుపాయాన్ని కల్పించాలన్నారు. ప్రభుత్వం పన్నులను 4 నుండి 5 రెట్లు పెంచుతున్నప్పుడు, ఆ నిధులను కాలనీల అభివృద్ధికి ఎలా ఖర్చు చేయాలో నిర్ణయించే పూర్తి అధికారం స్థానిక ఆర్‌డబ్ల్యూఏలకే ఉండాలన్నారు. అప్పుడే ఈ సంస్కరణలను ప్రజలు హృదయపూర్వకంగా ఆమోదిస్తారు. ఈ బిల్లులపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ప్రభుత్వం జూలై 24వ తేదీ వరకు గడువు ఇచ్చినందున ఆలోపే తాము ప్రతిపాదించిన ఈ ప్రజా రక్షణ సూచనలు పరిశీలించి బిల్లులో మార్పులు చేయాలని ఫెడరేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.



## మూసాపేట్ డివిజన్ పరిధిలో గల పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### జలమండలి జనరల్ మేనేజర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, జూలై 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి జలమండలి జనరల్ మేనేజర్ హరి శంకర్ ని మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పెండింగ్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా జనతా నగర్, భరత్ నగర్ కాలనీ లలో డ్రైనేజీ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన జలమండలి జనరల్ మేనేజర్ హరిశంకర్ సమస్యలున్న కాలనీలలో స్వయంగా పరిశీలించి స్వర్గతిన పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డి.జి.ఎం చంద్రశేఖర్ ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుకారాం, అక్బర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్‌లో అపూర్వ జనసందోహం మధ్య బండి రమేష్ జన్మదిన వేడుకలు

**కమ్మ సంఘం నాయకుల నుంచి విశిష్ట సన్మానం**





**కూకట్ పల్లి, జూలై 15 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ జన్మదిన వేడుకలు బుధవారం కూకట్‌పల్లిలోని ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ లో అపూర్వ జనసందోహం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కమ్మ సంఘం నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై రమేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలతో రమేష్ ని ఘనంగా సత్కరించారు. కార్యకర్తల జైకారాలు, శుభాకాంక్షలతో ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. జన్మదిన వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా కమ్మ సంఘం నాయకులు బండి రమేష్ ని ఘనంగా సన్మానించారు. కమ్మ సమాజానికి చేస్తున్న సేవలు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమాజ అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలను కొనియాడుతూ శాలువా కప్పి, పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజా సేవలో బండి రమేష్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ, తనపై చూపుతున్న అపారమైన ప్రేమ, ఆదరణ, అభిమానానికి ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ జన్మదినాన్ని కేవలం సంబరంగా కాకుండా ప్రజా సేవకు మరింత అంకితమయ్యే సంకల్ప దినంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాలు కల్పించడం, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం, కేక్ పంపిణీ, పేదలకు పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగి, ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్స్ ప్రాంగణం వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయింది. ఈ వేడుకలు బండి రమేష్ ప్రజాదరణకు, ఆయనపై కార్యకర్తలు, ప్రజల్లో ఉన్న అభిమానానికి నిదర్శనంగా నిలిచాయి.

## తెలంగాణకు కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

### సబితమ్మ సమక్షంలో పార్టీలో చేరికలు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ సర్కిల్ మీర్పేట్ కు సంబంధించిన యువకులు, నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్కల కామేష్ రెడ్డి మరియు అవినాష్ ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ వెనకాల నడవలనే ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని, యువతకైనా, రైతులకైనా, మహిళల కైనా, తెలంగాణ రాష్ట్రానికైనా ఎవరికైనా కూడా కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరగడంతో కేటీఆర్ పాత్ర కీలకమని తెలుపుతూ, ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగులను ఊడగొట్టి సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాటిచ్చి, అధికారంలోకి రాగానే కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్ల తోనే ఉద్యోగాలు నింపి వాటినే డబ్బా కొట్టుకుంటున్నాడని, నిజానికి వాళ్ళు ఇచ్చింది 10 వేలా ఉద్యోగాలే అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ ఫండ్ రిలీస్ చేయకుండా కాలయాపన చేస్తూ ఈ పతకాన్ని తుంగలో తొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో దీప్లాల్ చవాన్, బీరప్ప, సిద్దాల అంజయ్య, సునీతా బాల్రాజ్, మాధవి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాల్రాజ్, లక్ష్మణ్, లతా శేఖర్, చరణ్, సాయి, బిఆర్ఎస్వి స్టేట్ సెక్రటరీ షేర్ రామన్ తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధి జిహెచ్ఎంసి 62వ డివిజన్ బాలాపూర్ పరిధిలో నుండి తుక్కుగూడ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే, టీపీసీసీ సెక్రెటరీ యేల్మేటి అమరేందర్ రెడ్డి, మరియు రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ చొరవతో మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజవర్గం ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి దొడ్డి శ్రీకాంత్, చింతకింది భాను, బోదాస్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో 150 మందికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలు నాయక్, మాజీ కార్పొరేటర్ గజ్జల రామచందర్, జల్పల్లి పార్టీ ప్రెసిడెంట్ హైమ్మద్ బామ్, కంటెస్టెడ్ ఎంపీటీసీలు గుండోజి వెంకట్ చారి, ఎర్ర సుదర్శన్, రావుల లింగం, వంగేటి మధుసూదన్ రెడ్డి, కొండ శ్రీధర్ రెడ్డి, వరికుప్పల సురేష్(టిల్లు), మేకల కిరణ్, మేకల మహేందర్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, గుండ్ల కొమురయ్య, గుండ్ల శ్రీశైలం, మైత్రి ఆనంద్, మదారి భాస్కర్, గిరి నాయక్, ప్రేమ కుమార్, మరియు తదితరులు పాల్గొన్నారు.



## రామంతపూర్, ఫతేపూర్‌లో భూగర్భ మురికి నీటి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

### రూ.10 లక్షల సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

### మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్

**శంకర్‌పల్లి, జూలై 15 (క్రైమ్ మిర్రర్):** శంకర్‌పల్లి పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులకు మరింత వేగం పెంచుతూ బుధవారం 7వ వార్డు రామంతపూర్, 8వ వార్డు ఫతేపూర్ ప్రాంతాల్లో రూ.10 లక్షల సాధారణ నిధులతో భూగర్భ మురికి నీటి కాలువల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే పురపాలక సంఘం లక్ష్యమని అన్నారు. భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే అవకాశం కలుగుతుందని తెలిపారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రతి వార్డులో అవసరమైన మౌలిక సదుపాయాలను దశలవారీగా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్, మున్సిపల్ డీఈ జగదీశ్వరుడు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 428 మంది విద్యార్థులకు 856 యూనిఫాంల పంపిణీ

### మున్సిపల్ ఎస్‌హెచ్‌జీ సభ్యుల కృషితో కుట్టించిన దుస్తులు అందజేత

### మున్సిపల్ చైర్ పర్సన్ సాత ప్రవీణ్ కుమార్




**శంకర్‌పల్లి, జూలై 15 (క్రైమ్ మిర్రర్):** శంకర్‌పల్లి పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం . కే జి బి వి లో విద్యార్థినులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. మున్సిపల్ స్వయం సహాయక సంఘాల ఎస్ హెచ్ జి సభ్యులు కుట్టించిన యూనిఫాంలను మున్సిపల్ చైర్‌పర్సన్ సాత ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా మొత్తం 428 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున మొత్తం 856 యూనిఫాంలు పంపిణీ చేశారు. స్థానిక మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు కుట్టించిన యూనిఫాంలను అందించడం ద్వారా మహిళల ఉపాధికి ప్రోత్సాహం లభించడంతో పాటు విద్యార్థినులకు నాణ్యమైన దుస్తులు అందించగలిగామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ శ్వేతా పాండురంగారెడ్డి, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ ఏ. యోగేష్, టీఎంసీ జి. వినోద్ కుమార్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మధురవాణి, పాఠశాల ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ప్రొఫెసర్లపై పీవీఎన్ఆర్ టీవీ వర్సిటీ అధికారుల వేధింపులు

సంబంధంలేని కేసుల్లో ఇరికించే కుట్ర

కోర్టు ఉత్తర్వులను సైతం అమలు చేయని వైనం

ప్రశ్నించే గొంతులను తొక్కివేస్తూ మారుమూలకు బదిలీ

మీడియా సమావేశంలో డాక్టర్ ఆర్.ఎస్. ప్రసన్న కుమార్ ఆవేదన, ఆగ్రహం




**కూకట్ పల్లి, జూలై 15 (క్రైమ్ మిర్రర్):** ఎస్సీ, ఎస్టీ ప్రొఫెసర్లపై హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని పి.వి.ఎన్.ఆర్. తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.ఎస్. ప్రసన్న కుమార్ (ప్రస్తుతం వి.ఆర్.ఎస్ తీసుకున్నారు) ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరి వ్యక్తుల ప్రోత్సాహబలంతో సంబంధం లేని కేసుల్లో ఇరికించే కుట్రలు పన్నుతున్నారని వాపోయారు. హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అక్రమ మార్గంలో నియమించిన ఇన్చార్జ్ అధికారులను వెంటనే తొలగించి, సీనియారిటీ ప్రకారం అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అధికారులు కోర్టు ఉత్తర్వులను సైతం ఉల్లంఘించడం శోచనీయమన్నారు.

**అక్రమాలపై ప్రశ్నిస్తే బదిలీలు:** షెడ్యూల్డ్ కులం (మాదిగ)కు చెందిన తనపైనా, షెడ్యూల్డ్ తెగ (లంబాడ)కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఆక్వాకల్చర్ ఎక్స్‌టెన్షన్ - ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నవారు) లపైన, ప్రస్తుతం విధుల్లో ఉన్న మరో ప్రొఫెసర్‌పైన ఉద్దేశపూర్వక, నిరాధారమైన, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జ్ఞాన ప్రకాష్, రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ డాక్టర్ బి. ఉదయ్ కుమార్, పరిశోధనా విభాగం డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. హరి కృష్ణ, ప్రొఫెసర్ డాక్టర్ రామ్ సింగ్, డాక్టర్ ఇ. సునీల్ ఆనంద్, నాన్-టీచింగ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ షర్ఫుద్దీన్ కలిసి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇటీవల తిరిగి విధుల్లోకి చేరిన ప్రొఫెసర్ డాక్టర్ కె. వెంకట రమణ (వెటర్నరీ గైనకాలజీ అండ్ అబ్‌స్టెట్రిక్స్ విభాగం) పై ఉద్దేశపూర్వక,నిరాధారమైన, చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నారు. అక్రమాలపై ప్రశ్నించినందుకు జగిత్యాల జిల్లా కోరుట్ల (సీ. వి. ఎస్సీ ) లోని మారుమూల ప్రాంతానికి బదిలీ చేశారని తెలిపారు.

**రిజిస్ట్రార్ కీలక పాత్ర:** తనను వేధించడంలో రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ చంద్ర కీలక పాత్ర పోషించారని డాక్టర్ ఆర్.ఎస్. ప్రసన్న కుమార్ ఆరోపించారు. ప్రొఫెసర్ సేవలందించిన తనపై మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ కె. కొండల్ రెడ్డి, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీ డాక్టర్ వి. లు కుట్ర పన్నుతున్నారని, రవీందర్ రెడ్డి కారణంగానే, 2017-2018లో నేను వరంగల్ జిల్లా మమ్నూర్ కె.వి.కె లో ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్నప్పుడు తన ప్రొబేషన్ మరియు పదోన్నతి (ప్రమోషన్ ) నిలిపివేయబడ్డాయన్నారు. తన వల్లే తాను ఆయనకు జూనియర్‌గా మిగిలిపోయానన్నారు. వీరు (పి.వి.ఎన్.ఆర్. టీ.వీ.యు) లోని 'లైవ్‌స్టాక్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్' విభాగంలోనే పనిచేస్తున్నారు. ప్రస్తుతం తాను కాంగ్రెస్ కార్యకర్తగా ఉన్నానని, మాజీ ఐపీఎస్ అధికారి, ప్రస్తుతం బి. ఆర్ .ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సోదరుడినని వెల్లడించారు.

**చట్టవిరుద్ధం.. ఏకపక్ష చర్య:** పి.వి.ఎన్.ఆర్. టీ.వీ.యు మాజీ వైస్-ఛాన్సలర్ మరియు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బావమరిది అయిన డాక్టర్ రవీందర్ రెడ్డి, రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలో 2022లో పెబ్రేరులోని సి. ఎఫ్ .ఎస్. సి (కాలేజ్ ఆఫ్ ఫిషరీ సైన్స్) అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఆక్వాకల్చర్ ఎక్స్‌టెన్షన్) డాక్టర్ బాలాజీ గుగులోతును ఉద్దేశపూర్వకంగా సస్పెండ్ చేశారు. గౌరవనీయులైన హైకోర్టు తీర్పు వచ్చినప్పటికీ ఆయనను తిరిగి విధుల్లోకి తీసుకోలేదని, ఇది చట్టవిరుద్ధం, ఏకపక్ష చర్య అని ఆధారాలతో సహా ప్రసన్నకుమార్ వివరించారు. ఈ సమావేశంలో ప్రజా నాయకుడు సామాజికవేత్త క్రాంతికుమార్ , ఎమ్మార్పీఎస్ స్టేట్ నాయకుడు బోయ రమణ, ఎమ్మార్పీఎస్ లీడర్ రమేష్ ,దళిత మహిళ లీడర్ నికిత , ఓయూ లీడర్ అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి: ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూలై 15: కౌడిపల్లి మండలంలోని మొహద్‌నగర్ పరిధిలోని వరి కొనుగోలు కేంద్రాల్లో జరిగినట్లు ఆరోపణలు వస్తున్న అవకతవకల నేపథ్యంలో ఓ ఉద్యోగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని నర్సాపూర్ ఎమ్మెల్యే శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ ఘటనలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు ప్రాథమిక సమాచారం అందుతోందని, అందువల్ల జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు ఈ ఘటనపై సమగ్రంగా, నిష్పాక్షికంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయాలని ఆమె కోరారు. మృతి చెందిన ఉద్యోగి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే అండగా నిలిచి, తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విచారణను పూర్తి పారదర్శకంగా నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హెచ్చరించారు.

## ఎస్ ఐ ఆర్ పై బీజేపీ కొత్తపేట డివిజన్ కార్యాలయంలో ముఖ్య సమావేశం



క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, ఎల్బీనగర్,జులై 15: భారతీయ జనతా పార్టీ కొత్తపేట డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) కార్యక్రమంపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ ఎల్‌బీ నగర్ అసెంబ్లీ ఇన్‌చార్జ్, మేడ్చల్ జిల్లా ప్రభారి సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరై డివిజన్ నాయకులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా కృషి చేయడంతో పాటు, ఓటరు జాబితాలోని లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేర్ల సవరణ, మరణించిన లేదా అనర్హులైన వ్యక్తుల పేర్ల తొలగింపు వంటి అంశాల్లో ప్రజలకు పూర్తి సహకారం అందించాలని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ నాయకుడు చింతల సురేంద్రనాథ్ యాదవ్, కొత్తపేట డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్‌తో పాటు డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దూదేకుల ఫెడరేషన్ సాధనే లక్ష్యం

ఖమ్మంలో దూదేకుల భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తా

దూదేకుల ముస్లిం జేఏసీ చైర్మన్ షేక్ బడే సాహెబ్

ఖమ్మం దూదేకుల ఫెడరేషన్ సాధనే లక్ష్యం

ఖమ్మంలో దూదేకుల భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తా

దూదేకుల ముస్లిం జేఏసీ చైర్మన్ షేక్ బడే సాహెబ్



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం:** దూదేకుల ఫెడరేషన్ సాధనే లక్ష్యంగా పనిచేస్తానని రాష్ట్రంలో దూదేకుల ముస్లిం జేఏసీ ఐక్యతకు కృషి చేస్తానని దూదేకుల ముస్లిం జేఏసీ చైర్మన్ షేక్ బడే సాహెబ్ తెలిపారు. ఖమ్మంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర నూర్ బాషా దూదేకుల ముస్లిం ఐక్యవేదిక జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బడే సాహెబ్ కి అభినందన సభ ఖమ్మం రోటరీ నగర్ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా అధ్యక్షులు షేక్ సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతురావు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ లతీఫ్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ కమర్తపు మురళి లు బడే సాహెబ్ కి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బడే సాహెబ్ మాట్లాడుతూ ఖమ్మం లో దూదేకుల ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల చేసి రాష్ట్ర నాయకులు షేక్ పుల్లా సాహెబ్ అబ్దుల్ కలాం నాగ సైదులు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రోశయ్య చేతుల నాగేశ్వరరావు చల్లా ఆచ్చయ్య మేకల సుగుణ రావు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ అన్వర్ పాషా రిటైర్డ్ ఎస్సై షేక్ లాల్ బహదూర్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్దిక్ జిల్లా ట్రెజరర్ షేక్ జానీ లచ్చగూడెం సైద్ జాన్ జానిమియా మునీర్ సైదులు ఖాసీం జానీ మస్తాన్ వలి ముజాఫర్ రంజాన్ గోరె మియా ఖాసిం తదితరులు హాజరయ్యారు.

దూదేకుల ఫెడరేషన్ సాధనే లక్ష్యంగా పనిచేస్తానని రాష్ట్రంలో దూదేకుల ముస్లిం జేఏసీ ఐక్యతకు కృషి చేస్తానని దూదేకుల ముస్లిం జేఏసీ చైర్మన్ షేక్ బడే సాహెబ్ తెలిపారు. ఖమ్మంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర నూర్ బాషా దూదేకుల ముస్లిం ఐక్యవేదిక జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన షేక్ బడే సాహెబ్ కి అభినందన సభ ఖమ్మం రోటరీ నగర్ ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా అధ్యక్షులు షేక్ సలీం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబు ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతురావు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ లతీఫ్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ కమర్తపు మురళి లు బడే సాహెబ్ కి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బడే సాహెబ్ మాట్లాడుతూ ఖమ్మం లో దూదేకుల ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దూదేకుల చేసి రాష్ట్ర నాయకులు షేక్ పుల్లా సాహెబ్ అబ్దుల్ కలాం నాగ సైదులు వైరా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రోశయ్య చేతుల నాగేశ్వరరావు చల్లా ఆచ్చయ్య మేకల సుగుణ రావు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ అన్వర్ పాషా రిటైర్డ్ ఎస్సై షేక్ లాల్ బహదూర్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ సిద్దిక్ జిల్లా ట్రెజరర్ షేక్ జానీ లచ్చగూడెం సైద్ జాన్ జానిమియా మునీర్ సైదులు ఖాసీం జానీ మస్తాన్ వలి ముజాఫర్ రంజాన్ గోరె మియా ఖాసిం తదితరులు హాజరయ్యారు.

## విద్యాసంస్థల్లో డ్రగ్స్ నిరోధానికి కఠిన చర్యలు

జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాల్సిందే

ఈగల్ అధికారులకు డిజిపి ఆనంద్ సూచన

హైదరాబాద్: విద్యాసంస్థల్లో డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయాలని ఈగల్ విభాగంలోని అధికారులకు తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ స్పష్టం చేశారు. డ్రగ్స్ నిరోధించడంపై బుధవారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఈగల్ అధికారులతో సి.వి. ఆనంద్ ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో 'యాంటీ డ్రగ్స్ అండ్ సేఫ్టీ కమిటీలు' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రతి విద్యాసంస్థలో క్యాంపస్ సేఫ్టీ కో ఆర్డినేటర్ నియామకం తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిబంధనలు ఉల్లంఘించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అవసరమైతే గుర్తింపును రద్దు చేసేందుకు సిఫార్సు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతతోపాటు డ్రగ్స్ నివారణ చర్యలపై సేఫ్టీ కమిటీలు ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.